

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 13 ఆగష్టు 2024 13 పేజీలు




# దొంగలు బాబోయ్ దొంగలు

- హడలెత్తిస్తున్న బైక్ దొంగలు
- పార్కింగ్ చేసిన బైక్‌లను మాయం చేస్తున్న వైనం
- పట్టపగలే దర్జాగా చోరీలు
- ఆందోళన చెందుతున్న ద్విచక్ర వాహనదారులు
- స్పెషల్ టీం ను రంగంలోకి దించిన పోలీసులు



సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పెద్దపల్లి పట్టణంలో ఇటీవల కాలంలో ద్విచక్ర వాహన దొంగలు చెలరేగిపోతున్నారు. ఇంటి ముందు, షాపుల ముందు పార్కింగ్ చేసి ఉంచిన బైక్ లను మారుతాళాలతో సులభంగా దొంగిలించి వెళ్తున్నారు. పట్ట పగలే దర్జాగా వాహనాలను ఎత్తుకెళుతున్న ఘటనలు తరచు చోటు చేసుకుంటున్నాయి. రేప్పపాటులో తమ ద్విచక్ర వాహనాలు కనిపించకుండా పోవడంతో లబోదిబోమంటున్నారు ప్రజలు.లక్షలు వెచ్చించి పోలీసులు సిసి కెమెరాలను ఏర్పాటుచేసిన దొంగలు మాత్రం తెలివిగా జారుకుంటున్నారు.గడచిన మూడు నెలల వ్యవధిలో సుమారుగా 10 బైక్ లను దొంగిలించికెళ్లడం ఆందోళన కలిగిస్తుంది. కుటుంబానికి ఆసరాగా ఉండే ద్విచక్ర వాహనాలు చోరీకి గురిఅవుడుతుండడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2లో

## మతం పేరుతో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్ర

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్‌లో హర్ ఘర్ తిరంగా యాత్ర





సూర్య కరీంనగర్ ప్రతినిధి

మతం పేరుతో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు.సోమవారం కరీంనగర్ లో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనెహ్రూ అమలు చేసిన బానిసత్వ మరకలను తుడిచివేయాలి.. అంబేద్కర్ గొప్ప రాజ్యాంగం అందిస్తే... రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ అనేక పాపాలను యాడ్ చేసింది అని అన్నారు.మైనారిటీ సంతూష్టీకరణ విధానాలే దేశ అనిశ్చితికి కారణం అని ఉన్నారు.అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని అందిస్తే... అందులో కాంగ్రెస్ అనేక పాపాలను జత చేసింది. కాంగ్రెస్ చేసిన పాపాలను బీజేపీ కడిగే పని చేస్తే తప్పుపడతారా? అని ప్రశ్నించారు.వక్ఫ్ బోర్డు బిల్లుకు నెహ్రూ, పీవీ, మన్మోహన్ హయాంలో సవరిస్తే తప్పులేదట....ఆ తప్పులను సరిదిద్దేందుకు మోదీ వక్ఫ్ బోర్డు సవరణ (మిగతా 2లో)

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



సూర్య రాజన్న సిరిసిల్ల.

జిల్లాలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో వివిధ శాఖల ద్వారా స్టాళ్ల ప్రదర్శన చేపట్టాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించాలని అన్నారు. దేశ భక్తి గేయాలతో కూడిన నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాల క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ వీలుగా జూనియర్ కళాశాల మైదానాన్ని (మిగతా 2లో)



## రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

- కొనసాగిన భక్తుల రద్దీ

సూర్య వేములవాడ 2లో





త్వరలో కరీంనగర్ జిల్లాకు

## పర్యావరణ హితమైన ఎలక్ట్రికల్ బస్సులు

- కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ సుచరిత

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో..







సూర్య

సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



ఎలగందుల భిక్షపతి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, రాజన్న సిరిసిల్ల

# దొంగలు బాబోయ్ దొంగలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

– పట్టణంలోని హనుమాన్ నగర్ లో నీ అనిలా జువెలరీ షాప్ లో ఆదివారం అర్ధరాత్రి దొంగలు హల్చల్ చేశారు. షాప్ ముందు ఉన్న సీసీ కెమెరాల వైర్లను కట్ చేసి షెట్టర్ తాళం పగలగొట్టి 3 తులాల బంగారం,1.5 కేజీ ల వెండి అపహరించుకెళ్ళారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని స్థానిక సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

– బస్టాండ్ సమీపంలోని విద్యుత్ మోటార్లు రిపేరు చేసే షాపులో సుమారు రెండు లక్షల విలువైన సామాగ్రిని దొంగలు అపహరించుకోగా ఇందుకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డయ్యాయి పోలీసులు దర్యాప్తు చేపట్టి సీసీ ఫుటేజ్ ల ఆధారంగా నిందితుడిని గుర్తించి సొత్తును రికవరీ చేసి రిమాండ్ కు తరలించారు.

– పట్టణంలోని గుప్తా హాస్పిటల్ లో పనిచేసే శ్రీధర్ హాస్పిటల్ ముందు తన స్కూటీ నీ పార్కు చేసి హాస్పటల్ పనిలో ఉన్నాడు. బయటకు వచ్చాక తన బైక్ కనిపించకుండా పోవడంతో చుట్టూ వెతికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. స్థానిక సీసీ కెమెరాలు పరిశీలించగా గుర్తు తెలియని దొంగ తన ద్విచక్ర వాహనాన్ని తీసుకెళ్లడం గుర్తించారు




– పట్టణంలోని ఓ బేకరీ ముందు పార్కు చేసిన బైక్ ను 20 నిమిషాల వ్యవధిలో మాయం చేసుకెళ్ళడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిసి కెమెరాలు పరిశీలించగా దొంగ బైక్ ని తీసుకుని కరీంనగర్ వైపు వెళ్లినట్లు గుర్తించారు

బస్టాండ్ సమీపంలోని ఓ వైన్స్ షాప్ ముందు పార్కు చేసి ఉంచిన స్కూటీని రెప్పపాటు కాలంలో దొంగిలించుకు వెళ్లిన వైనం విస్మయానికి గురిచేసింది. సీసీ కెమెరాలు పరిశీలించగా గతంలో స్కూటీని దొంగిలించిన వ్యక్తే ఈ స్కూటీ నీ దొంగలించినట్లుగా గుర్తించారు.

– బస్టాండ్ సమీపంలోని ఓ ఇంటి ముందు పార్కు చేసిన రెండు ద్విచక్ర వాహనాలను రాత్రిపూట దొంగిలించికెళ్లిన దొంగలు బైక్ లలో పెట్రోల్ అయిపోవడంతో ఒక బైక్ ను స్థానికంగా వదిలేసి, మరో బైక్ ని అందుగులపల్లి సమీపంలో వదిలేసి వెళ్లిపోయారు. అయితే తమ ద్విచక్ర వాహనాలు లభించడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయలేదు. ఇలా చెబుతూ పోతే చాలామంది బాధితులున్నారు.

పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేసి చోరీలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలు చేయడానికి జంకుతారని ఒకవేళ దొంగతనాలు చేసిన సిసి ఫుటేజీతో దొంగలను పట్టుకోవడం సులభతరం అవుతుందని పోలీసులు పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ దొంగలు మాత్రం జంకడం లేదు.

## ప్రత్యేక నిఘా పెట్టాం...

**- ప్రవీణ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ పెద్దపల్లి..**



చోరీలు జరుగుతున్న నేపథ్యంలో అనుమానితులపై ప్రత్యేక నిఘా పెట్టాం. దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక టీం ను రంగంలోకి దించాం. అనుమానితుల సమాచారం పోలీసులకు తెలియజేయాలి. ఇంటి ఎదుట, షాప్ ల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

(మొదటి పేజి తరువాయి)

పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని కలెక్టర్ సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు ఆగష్టు 14 లోపు పంపాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్య అతిథి సందేశం అందించేందుకు వీలుగా స్పీచ్ కాపీ రూపకల్పనకు ప్రతి శాఖ క్లుప్తంగా నివేదికలను డి.పి.ఆర్.ఓ కు అందజేయాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకల వేదిక , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకలకు స్వాతంత్ర్య సమర యోధులను ఆహ్వానించాలని అన్నారు. జిల్లాలో నేత కార్మికులు , ప్రాముఖ్యమైన వ్యక్తులు వేడుకలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ వారి కార్యాలయంలో వేడుకల నిర్వహించి, జిల్లాలో జరిగే వేడుకలకు హాజరు కావాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.స్వాతంత్ర్య వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## హొటల్ యజమానులకు ప్లేట్స్,చెంచాల పంపిణీ

**సూర్య, రాయికల్**

మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని వివిధ హొటల్స్ నందు చాలా మంది ప్రజలు అల్పాహారం తినడానికి న్యూస్ పేపర్ వాడతారని,న్యూస్ పేపర్ నందు ఉండే అక్షరాలను వివిధ రసాయనాలతో ముద్రిస్తారు కాబట్టి,తద్వారా ప్రజలకు వివిధ రకాల వ్యాధులు ప్రబలుతాయని ప్రజలకు హొటల్ యజమానులకు అవగాహన కల్పిస్తూ గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యా బోధన చేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య హొటల్ యజమానులకు స్టీల్ ప్లేట్లు, చెంచాలు అందజేశారు.ఈకో ఫ్రెండ్లీ,ప్రకృతి సంరక్షణలో భాగంగా ప్లేట్స్,చెంచాలు అందజేసిన బొల్లె చిన్నయ్యను నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు యు.వి రమణి,మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి మహేశ్వర రావు,నాయకులు గుర్రం మహేందర్ గౌడ్, ఉపాధ్యాయులు సురేష్, మహేష్, రాజగోపాల్ ,కమరుద్దీన్, భవాని,పుష్పలత, శైలజ,వేణుగోపాల్ పాల్గొన్నారు.



## వైకుంఠ దామం నిర్మించాలని తహసీల్దార్ కు వినతి

**సూర్య గొల్లపల్లి**

గొల్లపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ వైకుంఠధామ నిర్మాణం చేయాలని స్థానిక తహసిల్దార్ కు గొల్లపల్లి మండల దళిత మోర్చా మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర ˇమంలో బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్ మాట్లాడుతూ దళితులు మండల కేంద్రంలో జనాభాపరంగా అధిక సంఖ్యలో ఉన్నారు కానీ వారిలో చాలామంది భూమిలేని నిరుపేదలు కనీసం ఇంట్లో ఎవరైనా చనిపోతే పూడ్చడానికి కాల్చడానికి కూడా స్థలం లేక చాలామంది కాలని వాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా దళితులు అనే వివక్షతో ఇతరుల భూములలో దహన సంస్కరణలు చేయడానికి ఎవరు ఒప్పుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇట్టి విషయమై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని ప్రజలకు సౌకర్యం కోసం వైకుంఠధామం పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. ఇట్టి కార్యక్ర మంలో బిజెపి ఐటీ సెల్ కన్వీనర్ చెవులమద్ది రాజు, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ సంగం కళ్యాణ్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు మానుపాటి రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మతం పేరుతో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్ర

(మొదటి పేజి తరువాయి)

బిల్లు తెస్తే తప్పుపడతారా? అని ఎద్దేవా చేశారు.పంద్రాగస్టున జెండా, ఎజెండాను పక్కనపెట్టి మువ్వెన్నెల జెండాను ప్రతి ఇంటిపై ఎగరేయండి అని పిలుపునిచ్చారు.జాతీయ జెండాను చేతపట్టని వాడు భారతీయుడే కాదు..జాతీయవాద భావజాలంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. నేటి నుండి పంద్రాగస్టుదాకా ప్రతి ఒక్కరి ఫోన్ వాట్సప్ లో మువ్వెన్నెల జెండాను డీపీలుగా పెట్టండి అని తెలిపారు.

## త్వరలో కరీంనగర్ జిల్లాకు పర్యావరణ హితమైన ఎలక్ట్రికల్ బస్సులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




పర్యావరణ హితమైన ఎలక్ట్రికల్ బస్సులు కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి అతి త్వరలో అందుబాటులోకి రానున్నాయని కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ రీజియన్ రూట్లలో మొత్తం 70 బస్సులు కేటాయించ బడ్డాయి అని తెలిపారు.కరీంనగర్ – జేబీఎస్ 33 బస్సులు,కరీంనగర్ – జేబీఎస్6,కరీంనగర్ – గోదావరిఖని 9,కరీంనగర్ – మంథని 4, కరీంనగర్ – కామారెడ్డి5,కరీంనగర్ – జగిత్యాల 6, కరీంనగర్ – సిరిసిల్ల ( నాన్స్టాప్ ) 6 కేటాయించారు.ఇందులో తొలివిడతగా 33 సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులోకి రానున్నాయి.ఈ 33 బస్సులు కరీంనగర్ – హైదరాబాద్ రూట్లో అద్దె ప్రాతిపదికన ( జిసిసి – గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు ) నడపబడతాయి వీటి పర్యవేక్షణ, ఆపరేషన్స్ మొత్తం ఆర్టీసీయే చూసుకుంటుంది అని తెలిపారు. ప్రస్తుతము వీటికి సంబంధించి అవసరమైన మౌళిక వసతుల ఏర్పాట్లలో భాగంగా ఎలక్ట్రికల్ పనులు కొనసాగుతున్నాయి. మౌళిక వసతుల ఏర్పాటు ప్రక్రియ పూర్తి అయిన తరువాత అతి త్వరలో ఈ ఎలక్ట్రికల్ సూపర్ లగ్జరీ బస్సులు రోడ్డెక్కనున్నాయని తెలిపారు.

## రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణమాసం రెండో సోమవారం సందర్భంగా ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. ఆలయంలోని పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు పూజలు కొనసాగించారు. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆర్జిత సేవలు రద్దు పరచి శీఘ్ర దర్శనం అమలు చేశారు. కొడేమొక్కులు, కుంకుమపూజల మొక్కులు చెల్లించుకున్నారు.

## గ్రామాల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు.

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని కిష్టంపేట, కుమ్మర్ పల్లి, ఆయోధ్య, గ్రామాలలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సేవా బస్తీలలో పురుషులకు,మహిళలకు,పిల్లలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ధర్మ జాగరణ ప్రముఖ్ తిరుకోవెల సురేందర్ మాట్లాడుతూ రక్షాబంధన్ అంటే రక్షణ, బాధ్యత లేదా సంరక్షణ యొక్క బంధం అని అన్నారు.ఈ రక్ష ఇంటింటికి వెళ్లాలన్న సంకల్పంతో ప్రతి ఇంటికి వెళ్లి ఈ రాఖీలను కడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు శీలం సంతోష్,పాలికా శేఖర్,పడాల శ్రీనివాస్, పసుపునూరి శ్రీనివాస్,భోగ హరికృష్ణ,సిరిపురం సురేష్,ఆడెపు సురేష్,సమితి సభ్యులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేసిన ప్రధానోపాధ్యాయులు

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తక్కలపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం ప్రధానో పాధ్యాయులు ఎల్ శంకరయ్య తన సొంత ఖర్చుతో ఉచితంగా 70 మంది విద్యార్థులకు యూనిఫామ్ లను అందజేశారు ఈ సందర్భంగా ప్రధానొ ఉపాధ్యాయులు శంకరయ్యను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం సంధ్యారాణి ఉపాధ్యాయులు సుజాత సప్న అంగన్వాడి టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారం కోసం బండి సంజయ్
# హర్ ఘర్ రోజ్ గార్ కార్యక్రమం చేపట్టాలి
### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర మంత్రి బండి సంజయ్ హర్ ఘర్‌తిరంగా పండుగ జరిగే సమయంలోనే కరీంనగర్ పార్ల మెంట్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి హర్ ఘర్ రోజ్ గార్ కార్యక్రమం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు సవాల్ విసిరారు. నిన్ను గెలిపించిన జన్మభూమి కోసం ఏమైనా గొప్ప పని చెయ్యక ఊరికే నేను డబుల్ పక్కా లోకల్ అని బాంబు లాంటి డైలాగులు కొడితే ఏం లాభం అనిమండిపడ్డారు. సోమ వారం మీడియాకు ఆయన ఒక ప్రకటన విడు దల చేశారు.బండి సంజయ్ ఎంతకాలం కరీం నగర్ ప్రజలకు ఈ నిరీక్షణ.. ఆవేదన అని ప్రశ్నించారు. ఎన్ని రోజులు ప్రజలు ఎదురు చూసేలా చేస్తావని ధ్వజ మెత్తారు. కరీం నగర్లో స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రజా సమ స్యల పరిష్కారానికి హర్ ఘర్ రోజ్ గార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేశారు. ఒక బృహత్తర కార్యక్రమాన్ని ప్రారం భించి స్వాతంత్ర దినోత్సవం రోజున కరీంనగర్ ప్రజలు జెండా ఆవిష్కరణతో పాటు నీ ఫోటోకు పాలాభిషేకం చేయించుకునేలా చూడా లని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధి లో ఐదు లక్షల 50 వేల హౌస్ హోల్డ్స్ కు లబ్ధి



చేకూర్చేలా చూడాలని డిమాండ్ చేశారు. ఊరికే ఊకదంపుడు ఉపన్యాసాలు మాని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు.దేశ సమైక్యత సమగ్రత దేశభక్తి పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేయడం తమ ప్రధాన కర్త వ్యమని పేర్కొన్నారు.స్వాతంత్ర దినోత్సవం సంద ర్భంగా దేశ మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఇంట జెండా ఎగరవేయడం మన లక్ష్యమని పేర్కొన్నారు.మీకు దమ్ముంటే తెలంగాణ అభి వృద్ధి, కరీంనగర్ అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు.చిల్లరగా మాట్లాడుతూ ప్రజల్లో చులకన కావద్దని, ప్రజల మెప్పు పొందేలా అభివృద్ధి చేసి చూపించాలని వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు.

### జిల్లా వ్యాప్తంగా విష జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్లరాజు**

**సూర్య కరీంనగర్ టౌన్**



జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విష జ్వరాలు చికెన్ గున్యా డెంగు మలేరియా వంటి వ్యాధులు విస్తరిస్తు న్నాయి. ప్రభుత్వము వ్యాధులు రాకుం డా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆస్పటల్ లో వసతులు కల్పిం చాలని ప్రభుత్వ ఆస్పటల్ లో వసతులు సరిపోకపోతే కొత్త పెల్లి మెడికల్ కాలేజ్ లో అత్యవసర బెడ్లు ఏర్పాటు చేసి రోగులకు వసతులు కల్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ జిల్లా నుండి కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి కూడా రోగులు కరీం నగర్ ఆసుపత్రికి వస్తున్నారని వారు అన్నారు. కావున వారికి సరిపోయే వసతులు కల్పించాలని అదేవిధంగా సాయంత్రం ఐదు గంటల వరకు ఓపి కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు కవ్వంపల్లి అజయ్ ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

### కేరళ వరద బాధితులకు డివైఎఫ్ఐ అండ
**డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి**

**సూర్య కరీంనగర్ టౌన్**



కేరళ రాష్ట్రంలో వాయినాడ్ వరద బాధితులకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి స్థానికులకు ప్రత్యేక అవసరాలు మౌలిక సదుపాయాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో వాణిజ్య వర్తక షాపుల్లో కేరళ వాయినాడు వరద బాధితులను ప్రతి ఒక్కరు ఎంతో కొంత ఆర్థిక సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకోవాలని ఈరోజు విరాళాలు స్వీకరించడం జరిగింది. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేష్ పటేల్ తిరుపతి మాట్లాడుతూ కేరళ వరద బాధితులను తక్షణ సహాయక చర్యలలో తమ సంఘం ఆ రాష్ట్రంలో అనేక సహాయక చర్యలలో పాల్గొంటుందని వారు తెలిపారు. ఆర్థిక వ్యాపారాలు వేతలు సినీ ప్రముఖులు దర్శకత్వం వివిధ రంగాల్లో ఉన్నవారు ఆర్థిక సహాయ సహకా రాలు చేయడానికి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభు త్వము తక్షణమే స్పందించి కేరళ వాయునాడు వరద బాధితులకు తక్షణమే వారికి ప్రత్యేక అవసరాలు ఇల్లులు కోల్పోయిన వారికి వరదలు చనిపోయిన వరద బాధితులకు తక్షణమే వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేరళ వరద బాధితులను ఆదుకోవడంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్న కృషి చాలా అభినందనీయమని వారు తెలిపారు. వరదలలో చిక్కి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబంలో అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లను కోరారు. అక్కడి యువతకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి వారి ఆర్థిక అవసరాలను గుర్తించి సాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు శ్రావణ్ రామ్ లాల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### కార్యదర్శి ని ఘనంగా సన్మానించిన ఈజీఎస్ వర్కర్స్
**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కే ప్రణీత్ ఇటీవల జరిగిన పంచాయతీ కార్యదర్శుల బదిలీలలో మానకొండూరు మండలం ఊటూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా వెళ్లగా సోమవారం మహాత్మా నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ప్రణీత్‌ను ఈజీఎస్ వర్కర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాస్, కారోబార్ జవ హర్ ఈ జి స్ వర్కర్స్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పుల మహేందర్,బొబ్బిలి అఖిల్ , గ్రామపంచాయతీ సిబ్బంది,ఈ జి స్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు భూమి పూజ
**సూర్య కొత్తపల్లి /కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రూరల్ మండలంలోని మందులపల్లి గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ హైమాస్ లైట్స్ పనులకు భూమి పూజ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయి స్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల అధ్య క్షులు కామ్రెడ్డి రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్ధన్ సీనియర్ నాయ కులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### యోగ గురువులకు సన్మానం
**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి మండలంలోని శ్రీరామచంద్ర ధ్యాన కేంద్రం లో యోగా గురు వులకు సన్మానాన్ని పలువురు యువకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వందల మంది యువకులకు ప్రజలకు యోగా శిక్షణ ఇస్తూ ఆరోగ్యకరమైన జీవితం కోసం బాటలు వేస్తున్న యోగా గురు వులకు సన్మానం చేయడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల యువకులు పాల్గొన్నారు.

### భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘంఏఐఎస్ఎఫ్
**-ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి**

**సూర్య కరీంనగర్ టౌన్**



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐ ఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని కమాన్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ జెండాను ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు వల్లి ఉల్లా ఖాద్రి ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా వలి ఉల్లాఖాద్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్బుద్దీన్ బాసు, ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు12 న AISF ఆవిర్భవించింద ని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయాలని చూస్తుం దని దీనిపై నేటి విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని బడ్జెట్లో కూడా విద్యార్థులకు నిధులు కేటాయించడంలో బిజెపి పూర్తిగా విఫలమైందని బిజెపి చేస్తున్న మతోన్మాద విధానాలను ఎండగడుతూ విద్యార్థి లోకాన్ని చైతన్య పరుస్తూ ఉద్యమాలకు సిద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పైడిపల్లి రాజు, బూడిద సదాశివ నగర అధ్యక్షులు కేశ బోయిన రాము ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్, నాయకులు సునావత్ శ్రీనివాస్ నాయక్, కసిరెడ్డి సందీప్ రెడ్డి రమ్య, వర్షిత, పౌర్ణమి, సౌమ్య, బోయిన విష్ణు తదితరులు పాల్గొన్నారు

### సీపీఐ జిల్లా జనరల్ బాడీ, నిర్మాణ కౌన్సిల్ సమావేశంను జయప్రదం చేయండి
**-సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**సూర్య కరీంనగర్ టౌన్**



ఈ నెల 20వ తేదీన హుజురాబాద్ పట్టణంలో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కరీంనగర్ జిల్లా జనరల్ బాడీ మరియు నిర్మాణ కౌన్సిల్ సమావేశంను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం కసిరెడ్డి సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీనీ రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేసుకునేందుకు నిర్మాణాన్ని పెంపొందించుకోవడం కోసం అన్ని జిల్లాల్లో సీపీఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నాయని ఈనెల చివరి వారంలో రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు కూడా హన్మకొండ లో జరగనున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా సీపీఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఈనెల 20వ తేదీన హుజురాబాద్ పట్టణంలో నిర్వహించనున్నామని ఈ సందర్భంగా పార్టీ జనరల్ బాడీ సమావేశం కూడా జరుగుతుందని,ఈ సమావేశాలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎం.ఎల్.ఎ కూనంనేని సాంబశివ రావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరవుచున్నారని సమావేశాలను జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా సీపీఐ కార్యకర్తలు సిద్ధం కావాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి,కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, అందె స్వామి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,టేకుమల్ల సమ్మయ్య,గూడెం లక్ష్మి,బత్తుల బాబు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలోని 12వ వార్డులో వార్డు కౌన్సిలర్ వేముల కవిత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ నిర్వహించారు. గత రెండు ,మూడు రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చెక్కులను మంజూరు చేసిందని కానీ చాలా వరకు కూడా ఇంకా పెండింగ్లో చెక్కులు ఉన్నాయని తక్షణమే వాటిపై దృష్టి సారించి వాటిని కూడా రిలీజ్ చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న 15 మంది అజీదారులకు ఇంకా రాలేదు అని తక్షణమే వారిని గుర్తించి వారికి చెక్కులను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 13 ఆగష్టు 2024




## పండ్లు తినడం ఆరోగ్యానికి భరోసా

**- కన్నుల పండువగా జగిత్యాల అల్ఫోర్స్ రెడ్ ఫెస్ట్ - 2024 - ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

సమాజంలో చోటుచేసుకునేటువంటి వివిధ అంశాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని రోజు వారిగా జరుగుతున్నటువంటి మార్పులను ఎప్పటికప్పుడు విద్యార్థులకు తెలియచేయవలసిన అవసరం చాలా ఉన్నదని ఆరోగ్యంగా ఉండటానికై వివిధ రకాల పండ్లు ఆహారంగా తీసుకోవాలని తద్వారా దినమంతా హుషారుగా ఉండటమే కాకుండా వివిధ కార్యకలాపాల్లో పాల్గొని విజయాలను నమోదు చేయవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక శివవీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో సృజనాత్మకంగా ఆకర్షణీయంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ రెడ్ ఫెస్ట్-2024, ఫ్రూట్స్ ఫెస్టివల్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పండ్ల ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా



ఆయుషు మెరుగుపడుతుందని చెప్పారు. సీజనల్ ఫ్రూట్స్ ని తినడంతో ఆరోగ్యంలో ఎటువంటి లోటు ఉండదని రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేడు వైద్యులు మందులు తెలిపే చీటిలో సైతం పండ్ల గూర్చి తెలియజేస్తున్నారని చెప్పారు. పండ్లను తినడం ద్వారా మేధాశక్తి సైతం పెరుగుతుందని చెప్పారు. జీవితంలో రంగులు ఒక భాగమని విభిన్న రంగుల ద్వారా వివిధ విషయాలను సులభంగా తెలుసుకోవచ్చునని గుర్తు పెటుకోవచ్చునని అన్నారు . రంగులు తెలుసుకోవడం ద్వారా అంశాల మీద పట్టు వస్తుందని ఘనవిజయాలను నమోదు చేయవచ్చని వివరించారు. రంగుల ద్వారా ఎన్నో విషయాలను సులువుగా గుర్తు పెట్టుకోవచ్చని జీవితాన్ని సైతం ఆనందాయంగా కొనసాగించవచ్చన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి "రెడ్ రెడ్ మై బెస్ట్ రెడ్" రెడ్ ఓ రెడ్ మై లైఫ్" "రెడ్ తండర్స్" "ఐలప్మై ఫ్రూట్స్ ఐలవ్ మై లైఫ్", రెడ్ రెడ్ ఆపిల్ లౌవ్లీ ఆపిల్, ఓహో రేంజ్ ఓహో రేంజ్ ఐయామ్ ఆరెంజ్, పలు నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. సుమారు 100 మంది విద్యార్థులు ఎరుపు రంగు మరియు వివిధ పండ్ల ఆకారాల దుస్తుల్లో పండుగ వాతావరణాన్ని సృష్టించారు. తరగతి గదులను వివిధ ఎరుపు రంగు వస్తువులతో మరియు పండ్లతో అలంకరించారు. విద్యార్థులు పాడిన రెడ్ రైమ్స్ అద్యంతం ఆకర్షనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం ప్రభుత్వ బాధ్యత

**- ఐ.జె.యి జాతీయ కౌన్సిల్ సభ్యులు జె.సురేంద్ర కుమార్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు వారి హక్కుల సాధన కోసం చేస్తున్న నిరవధిక నిరసన దీక్ష సోమవారం పదవ రోజుకు చేరుకుంది. ఈ, దీక్ష శిబిరానికి హాజరైన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జే. సురేంద్ర కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చేస్తున్న పోరాటం జర్నలిస్టుల హక్కు అని అన్నారు. జర్నలిస్టులను తక్కువ చేసి చూస్తే సహించేది లేదన్నారు. గత ప్రభుత్వాలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో, మండల కేంద్రాలలో ఇళ్ల స్థలాలు సాధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగిత్యాలలో పనిచేస్తున్న పాత్రికేయులకు స్థలం ఇప్పించడంలో నిమ్మకు నీరెత్తినట్టు ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారన్నారు.

**- జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు రైతు సంఘం మద్దతు**

జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు రైతు సంఘం మద్దతుగా నిలుస్తుందని రైతు సంఘం జిల్లా నాయకులు అన్నారు. రైతులకు గిట్టుబాటు




ధర కోసం చేసిన పోరాటంలో పాత్రికేయుల సహకారం మర్చిపోలేనిది అన్నారు. జర్నలిస్టులు కోరిన కోరికలు చాలా చిన్నవే,వాటిని ప్రభుత్వం త్వరలోనే పరిష్కరించాలని అన్నారు. జర్నలిస్టులకు న్యాయం జరగకపోతే రైతు సంఘం పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, ఐల్నేని సాగర్ రావు, భూమ్ రెడ్డి, శ్యాం, రాజిరెడ్డి, మల్లయ్య, మోహన్ రెడ్డి, రాజయ్య, గంగారెడ్డి, సురేందర్ రెడ్డి, గోపాలరావు, మల్యాల, పెగడపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీనివాసరెడ్డి సంఘ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు ఎస్ భాగ్యలక్ష్మి, మమత, లక్ష్మీ, కళావతి, పుష్ప, సోమలక్ష్మి,సభ్యులు పాల్గొన్నారు. వారితోపాటు గో సేన అసోసియేషన్ యువత జిల్లా అధ్యక్షులు కట్ట శివకుమార్, జగిత్యాల ట్రస్మా నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, మనోహర్ రెడ్డి, రామారావు, శ్రీకాంత్ లతోపాటు ట్రస్మ సంఘం నాయకులు ఏఐఎస్ఎఫ్ కార్మిక సంఘం నాయకులు ఎండి అక్రమ్, ముఖేష్, మహేష్, పాత్రికేయులకు సంఘీభావం తెలిపారు దీక్షలో పాల్గొన్న, పాత్రికేయులు,పన్నాల కమలాకర్ రెడ్డి,బొడ్డు పల్లి అంజయ్య, సిరిసిల్ల వేణుగోపాల్,మిర్యాల వంశీ కృష్ణ రావు, కడార్ల రంజిత్,సంకోజీ లింగమూర్తి, ఇట్టే రాజు,అనంతుల కాంతారావులకు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల రాజేందర్ మజీ వైస్ చైర్మన్ మన్సూర్, జగిత్యాల క్లబ్ కార్యదర్శి పుప్పాల అశోక్ కుమార్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ జే.జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, రాగుల గోపాల చారి ల తోపాటు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాపాత్రికేయులు పాల్గొన్నారు.

## పట్టణ వీధుల్లో కుక్కల గుంపు

**- ఆందోళనలో ప్రజలు**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణం లోని కృష్ణనగర్ 21 వార్డు రోడ్ నెంబర్ 6,7,8 ఏరియాలో సుమారు 30 కుక్కలు సంచరిస్తూ కాలనీ వాసులను ఆందోళనకు గురి చేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో మూడు ప్రయివేట్ హై స్కూళ్ళు ఉన్నాయి. నిత్యం స్కూల్ పిల్లలు,పాద చారులు ఈ కుక్కల గుంపు భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెల్లదిస్తున్నారు. నిత్యం ఎక్కడో ఒక చోట కుక్కల దాడులు జరుగుతునే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యవసర సమయాల్లో బయటికి వెళ్ళడానికి జంకుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనాల వెంబడి కూడా కుక్కలు పరుగెత్తి వాహన చోధకులను కరవడానికి వెంట పడుతున్నాయని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఎవరికైనా ప్రాణం మీదకు వచ్చేదాకా అధికారులు చూడొద్దని, జగిత్యాల మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



## అల్లె సంగయ్య సదా స్మరణీయులు

**సూర్య, కోరుట్ల టౌన్**



స్వర్గీయ అల్లె సంగయ్య సదా స్మరణీయులు అని వారి వ్యక్తిత్వంతో ఎంతోమందిని ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తి అని సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయం కోశాధికారి అల్లె ఆనంద్ సత్య నారాయణ అన్నారు. పట్టణంలోని ఆదర్శ విద్యాసంస్థల అధినేత, తెలుగు పండితులు, కవి స్వర్గీయ అల్లె సంగయ్య నాల్గవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సోమవారం యాచకులకు అన్నదానం నిర్వహించారు. ఆహార పొట్లాలను కుటుంబ సభ్యుల చేతుల మీదుగా యాచకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి విద్యావేత్తగా, వక్తగా, ఉపాధ్యాయునిగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన సంగయ్య విద్యారంగానికి చేసిన సేవలు మరవలేనివి అన్నారు. తనదైన శైలిలో అద్భుతమైన ఉపన్యాసాలతో విద్యార్థులను చైతన్యవంతం చేసే వారని, తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఆయన పాత్ర, కృషి మరవలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అల్లె సత్య నారాయణ, అల్లె సతీష్, రుద్ర వినోద్, బోగ నవీన్, నేమూరి సంజీవ్, గజం శంకర్, నామాల రాకేష్, రాచర్ల సుమన్, మచ్చ సాయి కృష్ణ, రాపెల్లి నరేష్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో శుక్రవారం సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన ను తిలకించడానికి భారులు తీరారు. స్వామి వారి విగ్రహలను గ్రామం నుండి అర్చకులు, నిర్వాహకులు డప్పుల చప్పుళ్ళతో ఆలయం వద్ద కు ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. అర్చకులు వేద మంత్రాల మధ్య వాస్తు హెూమం, జలాదివాసం, నీరాజనం, మంత్ర పుష్పం వంటి కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పులికాంత ప్రమోద్ కుమార్, వర్ధినేని లింగెరావ్, రెక్కల సంజీవ రెడ్డి, కల్లెడ శంకర్ , కల్లెడ రాజ శేఖర్ , భక్తులు ఉన్నారు.

## నేడు పూడూరు రైతు వేదికలా పంట సాగుపై అవగాహన

**- రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలి**

**-మండల వ్యవసాయ అధికారిణి జ్యోతి**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు రైతు వేదిక లొ మంగళవారం రైతులకు మొక్కజొన్న, చిరుధాన్యాలు, చీడపీడల యాజమాన్యం, పురుగు మందుల అవశేషాలపై శాస్త్రవేత్తలు శ్రవణ దృశ్య మాధ్యమం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ అవగాహణ కల్పించడం జరుగుతుంది మండలంలోని రైతులు పాల్గొని పంట సాగు విధానాలు తెలుసుకొని సాగు చేసుకోవాలని కొడిమ్యాల మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి తెలిపారు.

## దూలురులో ఉచిత కంటి శిబిరం విజయవంతం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దూలురు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆద్వర్యంలోశుక్ర వారం నిర్వహించిన ఉచిత కంటి శిబిరం విజయవంతం అయినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పిడుగు సంజీవ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేకుర్తి కంటి హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించగా 60 మందికి కంటి పరీక్షలు చేయగా 37 మందికి కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎల్లాల ప్రతాప్ రెడ్డి, గడ్డం శ్రీనివాస రెడ్డి, మామిడి పల్లి శ్రీనివాస్ రెడ్డి, అల్లె పరమేశ్వర్, మాజీ సర్పంచులు దయ్యాల లక్ష్మీ నర్సయ్య, జవిడి ప్రతాప రెడ్డి, కొమ్ముల కిసాన్ రెడ్డి, ఎంజీ రెడ్డి తదితరులు ఉన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 13 ఆగష్టు 2024




# గర్భిణీ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలకు చర్యలు
## - టిఫా స్కానింగ్ యంత్రాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి
## - గర్భిణీ స్త్రీల అందించే వైద్య సేవల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఉన్న గర్భిణీ మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా సురక్షిత ప్రసవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం కలెక్టర్ గర్భిణీ స్త్రీల అందించే వైద్య సేవల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ ఏం.ఎన్.ఏం, ఆశా కార్యక ర్తలను వినియోగించుకుని గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100% పూర్తి చేయాలని, ప్రతి గర్భి ణీ స్త్రీ తప్పనిసరిగా 3 సార్లు ఏ.ఎన్.సి చెక్ అప్ చేసుకొని అవసరమైన టీకాలు వేయించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పెద్దపెల్లి మాత శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం, మంథని లోని ఎంసిహెచ్, గోదావరిఖని లోని జనరల్ ఆసుపత్రి లలో అత్యధిక ప్రసవాలు సుర క్షితంగా జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి , గోదావరిఖని ఆస్పత్రులలో టిఫా స్కానింగ్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన గర్భిణీ మహిళలు వీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచిం చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణిశ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వ రమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికా రులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరిం చారు.అనంతరం మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు.

## ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

**- జీ.ఎం లు నరేంద్ర, కొప్పుల**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ఎప్పుడూ వెనుకాడదని ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర.సుధాకర రావు, ఏ.పి. ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జి.ఎం. కార్యాలయం నందు నూతన టేబుల్స్, కుర్చీలతో ఆధునీకరించిన క్యాంటీన్ ను ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఇతర ప్రభుత్వ రంగ సంస్థ చేయని విధంగా సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుం దని దానిలో భాగంగా జి.యం. కార్యాలయ ఉద్యోగుల కోసం క్యాంటీన్ ను ఆధునీకరించామని, కావున ఉద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకుంటూ, సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరు కావాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.ఆర్.సీ రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటూ జీ.ఎం గుంజపడుగు.రఘుపతి, అధికా రులు కాలేపు.చంద్రశేఖర్, ముప్పిడి రవీందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, కోల శ్రీనివాస్ తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గురుకులాల భద్రత మన అందరి బాధ్యత

**-సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్**

**సూర్య మంథని**



గురుకులాల భద్రత మన అందరి బాధ్యత అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. సోమవారం మంథనిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ను పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మూత్రశాలలను, స్నానపు గదులను , పడక గదులను, భోజన శాలను , తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల చేతిలోనే ఈ దేశ భవిష్యత్తు ఉందని.. బాలలు విద్యపై అధిక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు వారిని కంటికి రెప్పల్లా కాపాడాలని తెలిపారు. విద్యార్థులకు మెరు గైన విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, నూతన భవనాల నిర్మాణం కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు వర్షాకాలం, శీతాకాలం దృష్ట్యా స్నానానికి వేడి నీళ్లు కావాలని అడిగారని, వారి సమస్య పరిష్కారానికి ఎన్టిపిసి హెచ్ ఆర్ అధికారులతో మాట్లాడి వేడి నీరు సరఫరా చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్వైజర్ , సమతా సైనిక దళ్ నాయకులు చందనగిరి కుమార్, ఆత్రం హరీష్ పాల్గొన్నారు.

## వృద్ధాప్య వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం అరెంద గ్రామంలో సోమవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ వైద్య శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన వృద్ధులకు, ప్రజలకు,వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో మధుమేహం, అధిక రక్తపోటు,కీళ్ల నొప్పులు,మూత్రపిండాలు, మల బద్ధకం, దగ్గు-దమ్ము, నరాలు బలహీనత,మొదలగు వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.శ్రీవాణి,డిపిఎం విద్యాసాగర్,డాక్టర్ జోష్న, సిబ్బంది మేఘమాల, శ్రీనివాస్ ,కృష్ణమూర్తి,ఆశ వర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో నేడు వీడియో కాన్ఫరెన్స్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ రైతు వేదిక నందు మంగళవారం ఉదయం 10 గంటలకువీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) నిర్వహి స్తున్నామని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, ఏఈఓ గుడికందుల.అరవింద్ కోరారు. వానాకాలం లో మక్క సాగు, చిరు ధాన్యాలు సాగు - వివిధ రకాలు వాటి యాజమాన్యం,మొక్కజొన్న, చిరు ధాన్యాలు లో గల మేలు వంగడాల ప్రాముఖ్యత, సాగు చేస్తున్న రైతు అనుభవాల గురించి వివరిస్తారు. రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో హాజరుకావాలని వారు కోరారు.

## డ్రగ్స్ ను దూరం చేద్దాం ఆరోగ్యాలు కాపాడుకుందాం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



డ్రగ్స్ ను దూరం చేద్దాం ఆరోగ్యాలు కాపాడుకుందామని కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసు పత్రి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం డ్రగ్స్ నివారణ కోసం మెడికల్ సిబ్బందితో కలిసి ప్రమాణం చేశారు. ఈ సందర్భ ంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత తన బంగారు భవిష్యత్తును మత్తుమందుకు అలవాటు పడి చెడకొట్టు కోవద్దన్నారు. మీ తల్లిదండ్రులు ఎంతో ఆశతో పిల్లలను చదివిస్తుంటే కొందరు పిల్లలు మత్తుమందుకు అల వాటు పడి జీవితాలు పోగొట్టు కుంటున్నారన్నారు. మత్తును దూరం చేసు కుని ఆరోగ్యాలను కాపాడు కుందామని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ చక్రధర్, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ సరోజ, వైద్య సిబ్బంది ప్రకాశ్, శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులర్పించారు.సమగ్ర శిక్ష ఉద్యోగులకు భద్రత లేనందున తక్కువ వేతనాలతో పాటు పనితీవ్రత పెరగడం వలన చాలా మంది ఉద్యోగులు మరణిస్తున్నారని, పెరిగిన నిత్యవసరుల ధరలతో కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశన నీస్పృహ లకు లోనై గుండెపోటుతో సగటున ప్రతినెలకు ఇద్దరు చొప్పునస మగ్ర శిక్ష ఉద్యోగులు మరణిస్తున్నారని, ఖమ్మం జిల్లా కే దాసు రంగారెడ్డి , టి వి ప్రసాద్, వెంకట్ రాములు మమత లు గుండెపోటుతో మరణించారని తెలిపారు. సమస్యలతో తక్కువ వేదనతో పని చేయక చేయలేక చాలా మనోవేదనకు గురవుతన్నారని వాపోయారు. గత 15 సంవత్సరాలుగా ఉద్యోగాలు చేస్తున్న మాకు పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనం పెంచాలని మా సమస్యలే వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేసిక్ పే మినిమం టైమ్స్ చేయాలి ఆరోగ్య భీమా ఐదు లక్షలు ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగికి 10 లక్షలు ప్రయోజనం చెల్లించాలని, మానవత దృక్పథంతో పై సమస్యలు పరిష్కరించనట్లయితే దశలవారీగా నిరసన తెలియజేసి సమ్మెకు పిలుపునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘంఅధ్యక్షులు తిప్పని తిరుపతి, ప్రధాన కార్యదర్శి రవిరాజ్, తాళ్లపల్లి మల్లయ్య , కుంభాల సుధాకర్ రహీముద్దీన్ , శ్రీలత ,సంధ్యారాణి , రమేష్, సుందరగిరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హిందువులపట్ల దారుణాలపై కాంగ్రెస్ మౌనమేల

**-ఎర్రజెండాల గొంతులెందుకు మూగబోయాయి..**

**-విశ్వహిందూ పరిషత్ జిల్లాధ్యక్షుడు స్వరూప్ కిరణ్..**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

బంగ్లాదేశులో హిందువులపై ఇస్లామిక్ జిహాదీలు మారణహోమం జరుపుతున్నా కాంగ్రెస్ పార్టీ సహా ఇండీకూటమి పార్టీలు మౌనం వహించడాన్ని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ తప్పుబట్టారు. ఇటీవల కామారెడ్డిలో 10, 11తేదీలలో జరిగిన తెలంగాణా వర్షారంభ సమావేశాల్లో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్, జిల్లా కార్యదర్శిగా నాగులమల్యాల సత్యం నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శి సోమవారం విలేకరులతో మాట్లాడుతూ, బంగ్లాదేశులో హిందువులపై ఇస్లామిక్ జిహాదీలు జరుపుతున్న మారణహోమాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ దుశ్చర్యపై ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు. హిందువులకు అండగా ఉండాల్సిన పార్టీలు ఓట్లకోసం హిందువుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాద దేశాల పట్ల సానుభూతిని కనబరిచే సెలబ్రెటీలు, వామపక్ష ఎర్రజెండాల గొంతులు ఎందుకు మూగబోయాయని ప్రశ్నించారు. టెర్రరిస్టుల కాలికి ముల్లుగుచ్చుకుంటే విలవిలలాడే కుహనా సెక్యులరువాదులు ఏమయ్యారని నిలదీశారు. ఇలాంటి వారిపట్ల దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలో విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ శాఖలను బలోపేతం చేస్తామని, హిందువులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# సొంత ఇంటికి వచ్చినట్టు అనిపిస్తోంది

## -రక్షణతో కూడిన ఉత్పత్తిని అందించాలి -ఆర్జీ-1 ఏరియా జిఎం లలిత్ కుమార్

సూర్య-గోదావరిఖని

సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు తీసుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, సొంత ఇంటికి వచ్చినట్టు అనిపిస్తోందని జిఎం డి.లలిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి జిడికె ఓపెన్ కాస్ట్-5 సైట్ ఆఫీస్ ను సందర్శించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికులు విధి నిర్వహణలో ఎటువంటి ప్రమాదాలకు, అనా రోగ్యాలకు గురికా వద్దని, ఇందుకు అవసరమైన భద్రతా చర్యలను కట్టుదిట్టంగా, పటిష్టంగా నిర్వ హించడం జరుగుతుందని చెప్పారు. ఇక్కడ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత 100 శాతానికి పైగా ఉండడం సంతోషకరమని, భవిష్యత్తులో రక్షణతో కూడిన



ఉత్పత్తిని అందించాలని కోరారు. ఇక్కడి ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి త్వరితగతిన కృషి చేయడం జరుగుతుందని, కార్మికులు రక్షణ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత గని అధికారులకు తెలియజేయాలని జిఎం సూచించారు. అనంతరం జిఎం కార్మికులతో స్వయంగా రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కే. చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్.వి.రావు, ఏఐటయుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహేష్, పిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్, కాలరీ మేనేజర్ అనిల్ గబలే, సేఫ్టీ ఆఫీసర్ పొనుగోటి శ్రీనివాస్, బ్లాస్టింగ్ ఇంచార్జ్ పెరుమాళ్ళ శ్రీనివాస్, సర్వేయర్ చంద్రమౌళి, సంక్షేమ అధికారి ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి జిఎం లలిత్ కుమార్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను మర్యాదపర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాఆర్జీ-1 ఏరియాకు భూ సేకరణకు సంబందించిన అనుమతుల గురించి కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. జిఎం వెంట ఎస్టేట్ మేనేజర్ సాంబశివ రావు, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి

## -ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం

సూర్య, హుజురాబాద్



తక్కువ వేతనాలతో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత లేదని, దీంతో అనేక మంది మృతి చెందుతున్నారని, ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండా రాజిరెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ ఎంఆర్సి ముందు ఇటీవల మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదని, తక్కువ వేతనాలతో పాటు పని తీవ్రత పెరగడం, పెరిగిన నిత్యవసర ధరలకు కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశ, నిస్పృహలకు లోనై గుండెపోటుతో సగటున ప్రతి నెలకు ఇద్దరు మృతి చెందుతున్నారని అన్నారు. ఇప్పటికే సమగ్ర శిక్ష ఉద్యోగులు కొన్ని వందల మంది మరణించడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమ కోర్కెల్లో ముఖ్యమైన క్రమబద్ధీకరణ చేయాలని, తక్షణమే బేసిక్ పే (ఎంటఎస్) అమలు చేయాలని, ఆరోగ్య భీమా ఐదు లక్షలు, జీవిత భీమా 10 లక్షలు కల్పి ంచాలని, ఉద్యోగ విరమణ చేసిన వారికి పది లక్షల ప్రయోజనం కల్పిం చాలని అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో మా సమస్యలు పరిష్క రించని పక్షంలో దశలవారీగా నిరసనలు తెలియజేసి సమ్మెకు పిలుపు ఇస్తా మని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయ కులు మాదం రవిబాబు, సముద్రాల రమేష్, రంగు దామోదర చారి, తాళ్లపల్లి అమరేందర్ గౌడ్, శనిగర సుధామన్, పడమటింటి మధు, కుడికాల చక్రపాణి, బిస రమేష్, జ్యోతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి చూపు

## -అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

సూర్య, వీణవంక



వీణవంక మండల కేంద్రానికి చెందిన అయిత సారంగపాణి (66) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్) నేత్రదానంపై అవగాహన కల్పించగా, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్.వి.పి టెక్ని షియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్.వి.పి ఐ బ్యాంక్ కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య శోభారాణి, కుమారుడు, కోడలు అయిత సాయిశంకర్-స్పందన లకు, కూతు రు అల్లుడు నూక స్వాతి - శ్రీధర్ కు, సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంక టేశ్వర్లు, డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్), కంభంపాటి శివశంకర్ లకు సదా శయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లాఅధ్యక్షుడు నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినం దనలు, ధన్యవాదాలు తెలిపారు.



# మానాలను కమ్మరపల్లి మండలంలో కొనసాగించాలి

## -గ్రామ పంచాయతీల తీర్మానాలు

సూర్య రుద్రంగి



మానాల ఉమ్మడి గ్రామపంచాయ తీని కమ్మర్‌పల్లి మండలంలోని కొనసాగించాలని ఉమ్మడి మానాల ప్రజలు మానాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని కుల సంఘాల పెద్దమనుషులు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఉమ్మడి మానాల గ్రామాన్ని గతంలో మాదిరిగా నిజామాబాద్ జిల్లాలో కొనసాగించాలని, అలాగే మానాలను రుద్రంగి మండలంలో నుండి తొలగించి కమ్మర్ పల్లి మండలంలో కలపాలి లేదా 8 తండా గ్రామపంచాయతీలను కలుపుకొని ఉమ్మడి మానాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని మానాల గ్రామ ప్రజలు కుల సంఘాల సభ్యులు అన్ని పార్టీల నాయకులు మానాల లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. పూర్వపు కమ్మర్ పల్లి మండలంలో ఉన్నప్పుడు మాకు అధికారులపరంగా రాజకీయపరంగా మాకు ఎలాంటి ఇబ్బందులు లేవని మానాల గ్రామాన్ని రుద్రంగి మండలంలో కలిపినప్పటి నుండి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని అన్నారు.తహశీల్దార్ కార్యాలయనికి మానాల ప్రజలు వస్తే అధికారులు పని చేయడం లేదని, భూముల రిజిస్ట్రేషన్, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్ల కోసం వస్తే నెలల తరబడి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. అలాగే వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో కూడా రైతులకు ఇబ్బందిగా ఉందని అన్నారు, నిజామాబాద్ జిల్లాలో ఉన్నప్పుడు అసైన్డ్ భూములకు అక్కడి బ్యాంకులు లోన్లు ఇచ్చేవారని, రాజన్న సిరిసిల్ల జిల్లా బ్యాంక్ అధికారులు లోన్లు ఇవ్వడం లేదని అన్నారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,రాష్ట్ర కోఅపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మానాల ప్రజల కొరిక అయినటువంటి మండల మార్పుకు సహకరించాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల పెద్దమనుషులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమయ పాలన, క్రమశిక్షణ యువత ఎదుగుదలకు అవసరం

## -డాక్టర్ ఎంవి సతీష్ కుమార్

సూర్య, హుజురాబాద్ రూరల్



నేటి యువత అభివృద్ధి చెందాలన్నా, ఎదుగుదల రావాలన్నా సమయపాలన, క్రమశిక్షణ అత్యంత అవసరమని మెకా నికల్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ ఎంవి సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.సి.సి అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.సి.సి క్యాడేట్లు పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగి ఉండాలని అన్నారు. శారీరక, మానసిక దృఢత్వం ఉన్నప్పుడే అన్ని రంగాల్లో ముందుకు వెళ్తారని అన్నారు. ఈ శిక్షణలో ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ కోల్డ్ దాని యల్ లాట్జమ్, డాక్టర్ కెప్టెన్ రవీంద్ర బాబు, డిసి ఇంచార్జీలు మేజర్ సాగర్ సింగ్, జె. సూర్య ప్రసాద్, హవల్దార్ వికాస్ కుమార్, గులాబ్ సింగ్, లెఫ్టినెంట్ శ్రీలత, లెఫ్టినెంట్ రాజు, ఐఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### సూర్య కథనానికి స్పందించిన అధికారులు

# క్రీడా ప్రాంగణాలలో పిచ్చి మొక్కల తొలగింపు

## వారంలో క్రీడా పరికరాల ఏర్పాటు - ఎంపీడీవో

సూర్య బిక్కనూర్



క్రీడలు ఎరుగని క్రీడా ప్రాంగణాలు అనే కథనంతో మండలంలో ఉన్న క్రీడా ప్రాంగణాల దుస్థితిపై సోమవారం సూర్య దినపత్రికలో కథనం

సూర్య ఎఫెక్ట్

ప్రచురితం కాగా స్పందించిన జిల్లా యువజన క్రీడా అధికారులు ఇన్చార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డికి క్రీడా ప్రాంగణాలలో నెలకొన్న సమస్యలపై వెంటనే పరిష్క రించాలని ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం ఇన్చార్జ్ ఎంపీడీవో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు క్రీడా ప్రాంగణాలను శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బందిచే క్రీడా ప్రాంగణాలలో మొలచిన పిచ్చి మొక్కలను తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక క్రీడా ప్రాంగణంలో గ్రామపంచాయతీ కార్య దర్శి మహేష్ గౌడ్ గ్రామపంచాయతీ సిబ్బందిచే క్రీడా ప్రాంగణంలో మొలి చిన గడ్డిని, పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.

**వారం రోజుల్లో క్రీడా పరికరాలను ఏర్పాటు చేస్తాం- ఇన్చార్జ్ ఎంపీడీవో**



మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న క్రీడా ప్రాంగణాలలో నెలకొన్న సమ స్యలను వారం రోజుల్లో పరిష్కరించి, క్రీడాకారులకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేస్తామని, క్రీడా మైదానాలలో మొలచిన గడ్డిని తొలగిం చాలని మండ లంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు ఆదేశాలు జారీ చేసినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. యువత, క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునేందుకు క్రీడా ప్రాంగ ణాలలో మౌలిక వసతులతో పాటు క్రీడా పరికరాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్ర ఆవిష్కరణ

సూర్య సిరిసిల్ల టౌన్



సిరిసిల్ల ఇస్కాన్ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 25న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు ప్రాణనాథ అచ్యుతాదాస్ పిలుపునిచ్చారు.సిరిసిల్ల ఇస్కాన్ సెంటర్ కార్యాలయంలో ఈనెల 25న పెద్ద ఎత్తున తలపెట్టిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల ఇస్కాన్ సెంటర్ ఇన్చార్జి అచ్యుతాదాస్ మాట్లాడుతూ మానవాళికి దిశా నిర్దేశం చేసిన శ్రీకృష్ణుని జన్మదిన పురస్కరించు కొని ఈనెల 25న సిరిసిల్ల పద్మనాయక ఫంక్షన్ హాల్ లో జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు పిలుపు నిచ్చారు.

# రేషన్ దుకాణం డీలర్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదు

## - వచ్చే ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపాలిటీ బీజేపీ కైవసం అవుతుంది
## - కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డి పట్టణ కార్యవర్గ సమావేశం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రేషన్ దుకాణం డీలర్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదనీ అన్నారు. దరఖాస్తు చేసుకుని వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష లో అర్హత సాధించిన వారికి మాత్రమే రేషన్ షాపు కేటాయింపు ఉంటుందని అన్నారు. వేరే నియోజకవర్గాలలో కేటాయింపు ప్రక్రియ ఎలా జరుగుతుందో తెలియదు కానీ కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని 25 రేషన్ దుఖానాలకు గాను ఒక్క రేషన్ షాపు డీలర్ నియామకంలో కూడా అవకతవక జరగదని అన్నారు.అవినీతి రహిత కామారెడ్డి కోసం ప్రతి బీజేపీ కార్యకర్త ముందుకు రావాలనీ అన్నారు. అందుకోసం ఒక్క ఎమ్మెల్యే గెలిస్తే సరిపోదని, తనతో పాటు కౌన్సిలర్, సర్పంచ్ వంటి స్థానిక నాయకులు కూడా బీజేపీ వారు గెలిస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపాలిటీ బీజేపీ కైవసం అవుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వీపుల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్ నరేందర్, నాయకులు అనిత, వేణు, వెంకట, చారి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొదురుపాక పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

## పాఠశాలలో వసతులు, సదుపాయాల తీరుపై ఆరా తీసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య బోయినపల్లి**



సోమవారం బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంట గది, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో వసతులు, సదుపాయాల తీరుపై ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలోని ప్రశ్నలను సంధించి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల సమాధానాల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని ప్రశ్నించారు.. ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరా తీశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. తమ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి, జీవితంలో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని పేర్కొన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు.తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, తదితరులు ఉన్నారు.



## ప్రజావాణికి 131 దరఖాస్తులు

**-స్వీకరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 131 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.వో, సూపరింటెండెంట్లు, వివిధ మండలాల రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు విడుదల చేయకుంటే రైతులతో మహాధర్నా చేపడతాం

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి**

**సూర్య ఇల్లంతకుంట.**



మధ్య మానేరు, అన్నపూర్ణ జలాశయాలనుండీ ఇల్లంతకుంట మండల రైతాంగానీకి సాగు నీరు వదలని యెడల రైతులతో మహాధర్నా చేపడుతామని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి ప్రకటనలో సోమవారం తెలిపారు. మధ్యమానేరు, అన్నపూర్ణ జలాశయాలు ఉన్నప్పటికీ ఎగువన ఉన్న రంగ నాయక సాగర్, మల్లన్నసాగర్ లను జలాశయాల ద్వారా నింపి మండలం లోని అనంతగిరి జలాశయంలో మాత్రం నీరు నిలువ వుంచడం లేదని, రైతులకు నీరు లేకపోవడం వల్ల వరి నాట్లు వేసిన పొలాలు ఎండిపోయే ప్రమాదం లో ఉన్నాయన్నారు. మధ్యమానేరు జలాశయ కుడి కాల్వ ద్వారా మండలంలోని కందికట్కూర్, రంగంపేట, పాండలపురం, వంతడుపుల, నర్సక్కపేట, జవారిపేట, గాలిపల్లి గ్రామాల రైతులకు సాగునీళ్లు ఇవ్వాలన్నారు.ఇప్పటికే వరినాట్లు వేసే సమయం దాటి పోతున్న నీళ్లు ఇవ్వడం లేదని, అన్నపూర్ణ రిజర్వాయర్ మెయిన్ కెనాల్ తో పాటు, ఓవర్ ఫ్లో గేట్ల ద్వారా అనంతారం చెరువులోకి నీళ్లు విడుదల చేయాలని కోరారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, నీటి పారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి రెండు రోజుల్లోగా నీళు విడుదల చేయాలని, లేని పక్షంలో లో మండలం లోని అన్ని గ్రామాల రైతులతో కలిసి మహాధర్నా చేపడుతామని హెచ్చరించారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



పవిత్ర శ్రావణమాసాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి .శ్రావణమాసం రెండవ సోమవారం కావడంతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఉదయం నుంచి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి జలాభిషేకం చేపట్టారు.కుటుంబాలలో సంతోషం వెల్లివిరియ్యాలని,అష్టైశ్వర్యాలు కలగాలని కాంక్షిస్తూ ఆ శివయ్యను వేడుకున్నారు.

## రౌడీ షీటర్‌లకు ఎస్సై కౌన్సెలింగ్

**సూర్య ముస్తాబాద్**



స్థానిక పోలీస్ స్టేషన్ లో మండల ఎస్సై గణేష్ ఆధ్వర్యములో రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ రౌడీ షీటర్ లు తమ నేర ప్రవృత్తి నీ మార్చుకోవాలని,ఎవరైనా తమ నేర ప్రవృత్తి నీ మార్చుకోక అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై వారికి తెలిపారు.

## నేడే మందకృష్ణ కృతజ్ఞత సభ

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఎస్సీ వర్గీకరణకు అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ నేడు హైదరాబాద్ విచ్చేస్తున్న సందర్భంగా జరిగే కృతజ్ఞత సభను విజయవంత చేయాలని సిరిసిల్ల అంబేద్కర్ సంఘాల నేతలు పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు నుండి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలుపడేటట్టు చేసిన మందకృష్ణ మాదిగ మద్దతుగా నేడు జరిగే కృతజ్ఞత సభకు భారీగా తరలి వెళ్లాలని సిరిసిల్ల ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ఎఫ్, అంబేద్కర్ సంఘాల నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.నేడు హైదరాబాదులో తలపెట్టిన మందకృష్ణ మాదిగ కృతజ్ఞత సభకు అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలి రావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, నాయకులు అవునూరు ప్రభాకర్,గుండా థామస్,అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,ఆవునూరి వెంకట రాములు,పంగ రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు బీరువా విరాళం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని పెద్దూరు ప్రభుత్వ పాఠశాలకు పట్టణానికి చెందిన గుజ్జే తార పురుషోత్తంలు బీరువాను విరాళంగా అందజేశారు. సోమవారం పెద్దూరులోని పాఠశాల ఆవరణలో గుజ్జె తారా పురుషోత్తముల మనవడు గుజ్జే చైత్విక్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాలకు పదివేల రూపాయల విలువైన బీరువాను బహుకరించారు. సందర్భంగా చిన్నారిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రవర్తుల రమాదేవి, ఉపాధ్యాయ బృందం గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, బైరి వాణిశ్రీ, కదర్ల కల్పన, ఉత్తమ్ విజయ్ కుమార్, నాగుల వీణ, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో 23గ్రామాల నుండి వచ్చిన 88 మంది కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను సోమవారం లబ్దిదారులకు 88,10,208 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన మేడిపల్లి సత్యం .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు,మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## వంతడుపులలో పోలీసులు నాక బంది

**సూర్య. ఇల్లంతకుంట.**



మండలంలోని వంతడుపుల గ్రామ సమీపంలో ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఇండిపెండెన్స్ డే దృష్ట్యా పోలీసులు సోమవారం నాకబంది కార్యక్రమాన్ని చేపట్టి వాహనాలను పరిశీలించి తనిఖీ చేశారు.ప్రతి వాహన దారుడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుళ్ళు వున్నారు.

## ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువు లోగా పరిష్కారం చేయాలి

**- దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి బ్యూరో**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 170 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. దరఖాస్తులను పెండింగ్లో ఉంచవద్దని వివిధ శాఖల అధికారులకు సూచించారు. శాఖల వారీగా పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో పెండింగ్ ఫిర్యాదులను పూర్తి చేయాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 170 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 86 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను పరిష్కరించడంపై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రజావాణిలో డిఆర్డిఓ సురేందర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, సిపిఓ రాజారాం, డిపిఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కల్లూరు వాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలి

**- మాజీ సర్పంచ్ అంజయ్య**

**సూర్య, కోరుట్ల:**



మండలంలోని కల్లూరు వాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలని కల్లూరు తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు కల్లూరు వాగుపై నుండి రాకపోకలు నిలిచిపోవడంతో చుట్టుపక్కల గ్రామాల వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు లోలెవెల్ వంతెన ఎన్నిసార్లు మరమ్మత్తులు చేసినా కొట్టుకుపోవడంతో అనేక అవస్థలు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దృష్టికి తీసుకువెళ్లామని ఎమ్మెల్యే సంజయ్ లో లెవెల్ వంతెనను పరిశీలించారన్నారు. అనంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారని అంజయ్య పేర్కొన్నారు. హై లెవెల్ వంతెన నిర్మాణం త్వరగా చేపట్టి నిర్మాణం చేయాలని అంజయ్య ప్రభుత్వానికి,స్థానిక ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

# "ప్రైవేటు" పనులకు ప్రభుత్వ ఉద్యోగులు

## - అద్దె వాహనానికి డ్రైవర్ గా.... వాహనం వెంబడి సహాయకుడిగా.....

## - జగిత్యాల రూరల్ ఎంపిడివో కార్యాలయ అధికారుల కక్కుర్తి

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల రూరల్ ఎంపిడివో కార్యాలయ అధికారులు "ప్రైవేటు" పనులకు ప్రభుత్వ ఉద్యోగులను స్వేచ్ఛగా వాడుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో తమకు కేటాయించిన విధుల్లో కొనసాగాల్సిన క్రింది స్థాయి ఉద్యోగులు తమపై అధికారులు చెప్పినట్టు నడుచుకుంటున్నట్టు సమాచారం. తద్వారా పనులను వదిలి అధికారులతో బయట తిరిగే అవకాశం ఒకవైపు, అధికారుల వెంట ఉండి తమ శాఖ పరిధిలోని ఉద్యోగులను శాసించే చాన్స్ మరో వైపు కనిపించడంతో ఉద్యోగులు కూడా అధికారులు చెప్పినట్టు నడుచుకుని అధికారుల వద్ద మార్కులు కొట్టేస్తున్నట్టు జిల్లాలో చర్చ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ప్రైవేటు వ్యక్తులు చేయవలసిన పనులను ప్రభుత్వ ఉద్యోగులతో నెట్టుకొస్తూ ప్రైవేటు వ్యక్తులకు చెల్లించవలసిన డబ్బులను అధికారులు తమ జేబుల్లో వేసుకుంటున్నారని ఆ



శాఖ ఉద్యోగుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. జగిత్యాల రూరల్ ఎంపిడివో కు వాహన భత్యం కింద ప్రతినెల రూ 34,000 చెల్లిస్తున్నారు. సంబంధిత అధికారి ప్రైవేటు వాహనాల యజమానులతో ఒప్పందం కుదుర్చుకుని వాహనాన్ని లీజు ప్రాతిపదికన ఏర్పాటు చేసుకోవాలి. ఇందుకు గాను ఎంపిడివో వాహన భత్యం రూ 34,000 ప్రైవేటు వాహన యజమానికి చెల్లించాలి. ఈ డబ్బుల్లో ప్రైవేటు వాహన యజమాని వాహనంతో పాటు డ్రైవర్ ను కూడా నియమించాల్సి ఉంటుంది. కాని ఎంపిడివో కార్యాలయ అధికారులు తమ సన్నిహితుల పేరిట తామే వాహనాన్ని ఏర్పాటు చేసుకుని డ్రైవర్ గా ప్రభుత్వ ఉద్యోగిని వాడుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తద్వారా ప్రైవేటు వాహన డ్రైవర్ కు ప్రతినెలా చెల్లించే జీతం డబ్బులు మిగులుతున్నాయి. కార్యాలయంలో పని చేసే మరో ఉద్యోగిని కూడా వాహనంలో సహాయకునిగా తీసుకువెళ్తున్నట్టు తెలిసింది. వీరిద్దరూ ఎల్లప్పుడూ సంబంధిత అధికారి వెంట ఉండి తమ విధులకు ఎగనామం పెడుతున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లక్షల జీతం తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్లో కొనసాగవలసి ఉండగా ప్రైవేటు పనులు చేస్తూ ప్రభుత్వం ద్వారా జీతం పొందుతు తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్న వారి తీరు పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు జగిత్యాల రూరల్ ఎంపిడివో కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణి సమస్యలను అధిక ప్రాధాన్యత తో పరిష్కరించాలి

## - ప్రజావాణి ఫిర్యాదులు 91

## - జిల్లా అదనపు,కలెక్టర్ పి.రాంబాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి . రాంబాబు, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను , (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు,కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 91 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, ఆర్డిఒలు, మధుసూధన్, ఆనంద్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, డిపివో రఘు వరుణ్, సిపిఓ, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితా రూపకల్పన

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీల వారీగా ముసాయిదా ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితా రూపకల్పన పై సంబంధిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహించే అవకాశం ఉందని , దీనికి అవసరమైన ముసాయిదా ఓటర్ జాబితా గ్రామాల వారీగా రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల ఓటర్ జాబితా ప్రకారం గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితా సవరణకు చర్యలు తీసుకోవాలని, 18 సంవత్సరాల నిండిన అర్హులైన నూతన ఓటర్లను నమోదు చేయాలని, అదే సమయంలో మరణించిన వారి ఓటు వివరాలు తొలగించాలని, గ్రామాల్లో బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ముసాయిదా ఓటర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల అధికారులు



అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణ కృషి చేయాలని అన్నారు. గ్రామాలలో వన మహోత్సవం కింద నిర్దేశించిన మొక్కల లక్ష్యం పూర్తి చేయాలని, మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, డివిజనల్ పంచాయతీ అధికారులు ఎంపీడీవోలు ,మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో పదవ తరగతి విద్యార్థిని మృతి

**సూర్య-గోదావరిఖని:**



ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్ షిప్‌లోని సెయింట్ క్లైయిర్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న ఎం.సాహితీ(15) అనే విద్యార్థిని ఆదివారం రాత్రి గుండె నొప్పితో మరణించినట్లు తెలిసింది. ఎన్టీపీసీ టౌన్ షిప్ లోనే నివాసముంటున్న సాహితీ కి ఒక్కసారిగా రాత్రి ఛాతిలో నొప్పి రావడంతో ఎన్టీపీసీ ఉద్యోగులకు సంబంధించిన ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో సదరు ఆసుపత్రి వైద్యులు కరీంనగర్ కు వెళ్లాలని సూచించగా వారు వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలోనే సాహితీ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పదవ తరగతి చదివే విద్యార్థిని గుండెపోటుతో మరణించడం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విషాదాన్ని నింపింది.

# భక్తులకు కొంగుబంగారంగా మారిన తాపాల లక్ష్మీ నరసింహ స్వామి

## - వివాహ శుభకార్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారిన తాపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయము...

## - నేటి నుంచి దేవాలయ 20 వ అధ్యయన బ్రహ్మోత్సవ వేడుకలు ప్రారంభం

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లోని స్వయంభూ శ్రీ శ్రీ శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం భక్తులకు కొంగు బంగారంగా మారింది. భక్తులు కోరికలు తీర్చే స్వామిగా , వివాహ శుభకార్యాలకు కరీంనగర్ జిల్లాలోనే శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. ఈనెల 13 మంగళవారం నుండి దేవాలయ 20వ అధ్యాయన బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. వేద పండితులు, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ తిరునగిరి వేంకటాద్రి స్వామి నేతృత్వంలో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు 13వ తేదీ నుండి 19వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయ కమిటీ తగిన ఏర్పాటు చేసింది. 13,14,15 తేదీల్లో విశేష పూజ కార్యక్రమాలు, 17 వ తేదీన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవము, సామూహిక అన్నదాన కార్యక్రమం, సామూహిక కుంకుమార్చనలు, హోమ కార్యక్రమాలు , 18,19 తేదీల్లో వివిధ పూజా కార్యక్రమాలను సహాయ అర్చకులు శ్రీ తిరునగిరి చక్రధర స్వామి, పరంకుశం వెంకటరమణ, తిరుకోవళ్ళూర్ కిరణ్ కుమార్, అభిలాష్, లక్ష్మీ వర్ధన్, హర్షవర్ధన్, విష్ణువర్ధన్ చే నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. 20వ అధ్యాయన బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో సమస్త భక్తులు పాల్గొని శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## గత పదేళ్ళలో నగరాన్ని

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాము

## - ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గత పదేళ్ళలో నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా సోమవారం రోజు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి 6 వ డివిజన్ లో పర్యటించారు. పాతబజార్ ప్రాంతంలో స్థానిక కార్పోరేటర్ కోల మాలతి సంపత్, ఇంచార్జ్ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్ రావు నగరపాలక సంస్థ కు చెందిన ఎల్ ఆర్ ఎస్ కు చెందిన 27 లక్షలతో ప్రాంతంలోని వివిధ కాలనీల్లో ఎస్ డబ్ల్యుజీ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం కు భూమీ పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్ రావులు గల్లీలో పాదయాత్ర చేసి... సమస్యలను తనిఖీ చేశారు. స్థానిక మహిళలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చేపట్టిన సీసీ రోడ్డు, ఎస్ డబ్ల్యుజీ డ్రైనేజీ పనులు నాణ్యత తో వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.... నగరంలోని ప్రతి డివిజన్ లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టి సమస్యలు పరిష్కరించామన్నారు. పెండింగ్ అభివృద్ధి పనులేమైన ఉంటే వాటిని కూడ దశల వారిగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ పరిపాలనలోనే నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనుల జాతర సాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు నాంపల్లి శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు, డడివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సంఘం ఏఐఎస్ఎఫ్

**సూర్య జమ్మికుంట**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు హాజరై జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశం లోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తం ప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్దీన్ బాసు, ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు12 న ఆవిర్భవించిందని విష్ణు పేర్కొన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బాని సత్వం నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే



పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యము మా జన్మ హక్కు అని మాబిఅంతంబిచూసిన- స్వాతంత్ర్యో ధ్యమ బిపంతంబివీడం అంటూ నినాదించారని అన్నారు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భరతమాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవకిషోరుల బలి దానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశ ములోనే ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పా టైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామ న్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరా టాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భా వం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలేబిఊపిరిగా – పోరాటాలేబిప్రాణంగా – విద్యారంగబిసమస్యలబిపరిష్కారమే ధ్యేయంగా చదువుతూ బిపోరాడుతాం-చదువుకైబి పోరా డుతాం అంటూ కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్‌పవణ్, ప్రదీప్, శ్రీవల్లి, మనిష, రమ్యా, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ప్రాథమిక పాఠశాలకు

## హెడ్మాస్టర్ పోస్టు మంజూరు చేయాలి

**-ఎస్టీయూ డిమాండ్**

**సూర్య తిమ్మాపూర్**



ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెడ్ మాస్టర్ పోస్ట్ మంజూరు చేసి అర్హత కలిగిన ఉపాధ్యాయులతో వెంటనే భర్తీ చేయాలని ఎస్టీయూ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ఆర్. శ్రీనివాస్, కట్టా రవీంద్ర చారి డిమాండ్ చేశారు. సోమవారం తిమ్మాపూర్ మండలంలో ఎస్టీయూ సంఘ సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వ హించారు ఈ సందర్భంగా మండలంలోని దాదాపు అన్ని పాఠ శాలల్లో ఉపాధ్యాయులకు ఎస్టీయూ సంఘం సభ్య త్వాన్ని అందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ డీఎడ్, బిఎడ్ అర్హత కలిగిన ఉపాధ్యా యులం దరికీ LFLHM పదోన్నతికి అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నాలుగు పెండింగ్ డిఏలను వెంటనే మంజూరు చేయా లని పిఆర్సి అమలుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేయాలని ఈ సంద ర్భంగా వారు కోరారు.పాఠశాలలకు సర్వీస్ పర్సన్లను నియ మించడానికి, ఉచిత కరెంటు అమలుకు ఆదేశాలిచ్చిన ముఖ్యమ ంత్రికి జిల్లా శాఖ కృత జ్ఞతలు తెలియజేసింది.అనంతరం 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యా యులందరికీ వెంటనే తగు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో కందుకూరి వివేకా నంద చారి ,విజ్జగిరి రవి, ఎలుగూరి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లోని రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది

-బాగు చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేయాలని ధర్నా

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలో రోడ్ల పరిస్థితి దినదిన గండంగా రోజురోజుకు ఒక గండంగా మారుతూ నరకంలతయారు అవుతున్న పట్టించుకొనే నాదులే కరువైతున్నారు. నగరంలో ప్రధాన రహదరులతో పాటు అంతర్గత రహదారులు నరకాన్ని తల పిస్తున్నాయి అని తెలుగుదేశం పార్టీ ఆరోపిస్తూ సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయ కులు మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖవారు వారి ఆధీనంలోని రోడ్ల మరమత్తులను ఏమాత్రం పట్టిచుకో వడంలేదు నగరంలో రోడ్ల పరిస్థితి అంచనావేయుటకు తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బృందం నగరంలో ఐదు రోజుల క్రితం కొన్ని డివిజండ్లలో పర్యట ించడం జరిగినది. ముఖ్యంగా పను నల్లో నాణ్యతకు తిలోదకాలు ఇస్తు న్నారు. దెబ్బతిన్న రోడ్లను అధికారులు కాని పాలకవర్గం కాని ఎమాత్రం పట్టించుకోకపోవడం సోచనియమయిన విషయం అని అన్నారు. ఈ కార్య క్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో, మాజీనియోజకవర్గం ఇంచార్జ్ కళ్యాడపు ఆగయ్య, నాయకులు పాల్గొన్నారు.

### జామా మసీద్, ఈద్గా మేనేజ్ మెంట్ అధ్యక్షులుగా ముజాహిద్ హుస్సేన్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ జామా మసీద్, ఈద్గా మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షులుగా ఎండి. ముజాహిద్ హుస్సేన్ ఎన్నికయ్యారు. కమిటీ ఎన్నికలు ఆదివారం జామా మసీదులో జరుగగా అధ్యక్ష పదవికి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, మహ మ్మద్ అబ్దుల్ గఫర్, మహమ్మద్ నవాబ్ లు పోటీ పడగా ముజాహిద్ హుస్సేన్ గెలుపొందారు. కార్యదర్శి పదవికి ముగ్గురు పోటీలో నిలువుగా మున్న విజయం సాధించారు. అనంతరం ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ అలాగే ముస్లింల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.

## ముస్తాబాద్‌లో కేటీఆర్ పర్యటన

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ లో కేటీఆర్ పర్యటన లో భాగంగా బిఆర్ఎస్ నాయకులు ఆనా రోగ్యముతో బాధపడు తుంటే వారిని సోమవారం రోజున సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వారి ఆనా రోగ్య పరిస్థితి తెలుసుకొని తమకు కావాల్సిన వైద్య సదుపాయము కల్పించి వారికి అండగా ఉంటామని కేటీఆర్ అన్నారు.

### ఘనంగా గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ 132వ జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కళాశాల గ్రంథపాలకుడు రామ్ మోహన్ మాట్లాడుతూ భారతదేశంలో గ్రంధాలయ శాస్త్రాన్ని అభివృద్ధి పరిచి పుస్తక పఠన ప్రాము ఖ్యతను, గ్రంథాలయ శాస్త్ర పుస్తకాల వర్గీకరణను తెలిపారని అన్నారు. ప్రతి విద్యార్థి గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య, హుజురాబాద్**



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎ స్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవంను సోమవారం హుజురాబాద్ లో ఘనం గా జరిగింది. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భ ంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్ మాట్లాడుతూ మాతృభూమి విముక్తికై 1936లో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావించిందని, దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు దోమాటి వేణు గోపాల్, సహాయ కార్యదర్శి రాపెల్లి రోహిత్, నాయకులు లంక దాసరి రాహుల్, అడేపు అరుణ్, రాజేష్, వరుణ్, శ్రీ చరణ్, శ్రీకాంత్, వంశీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



స్వాతంత్రం వచ్చి 78 సంవత్స రాలు అవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం హుజురా బాద్ పోస్ట్ ఆఫీస్ లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ప్రజలు కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. దేశ అభివృద్ధి కోసం, ప్రగతి కోసం పౌరులుగా తమ బాధ్యతలను నిర్వర్తిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ యు. మహేందర్, పత్తి అమర్నాథ రెడ్డి, పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో నషా ముక్త్.. భారత్ అభియాన్ కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో కేంద్ర ప్రభుత్వం సూచించిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఘనం గా జరిగింది. ఈ సందర్భంగా హుజురా బాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో పోస్ట్ ఆఫీస్ వారి ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యా ర్థులు జాతీయ పతాకాలను చేత పట్టుకొని డ్రగ్స్ కు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాకా లను ఎగురవేశారు. ఈ పోస్టుమాస్టర్ ఊకంటి మహేందర్, మోహన్, ఆల్ఫోర్స్ ప్రధానోపాధ్యాయులు సంగీత, పలువురు ఉపాధ్యాయులు, పోస్ట్ ఆఫీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు, పిల్లలకు దుప్పట్లు, పుస్తకాల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



శ్రీ సర్వదేవ పరంజ్యోతి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం హుజు రాబాద్ పట్టణంలోని గణేష్ నగర్ లోని అంగన్ వాడి కేంద్రంలో వృద్ధులకు, పిల్ల లకు దుప్పట్లు, పుస్తకాల పంపిణీ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా 20 మంది వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అంగన్ వాడిలో చదివే పిల్లలకు కాపీలు, పుస్తకాలు, పల కలు, బలపాలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బర్మావత్ యాదగిరి నాయక్, కల్లేపల్లి రమాదేవి, కల్కి భగవాన్ సేవా సంఘం సభ్యులు పత్తి తిరుపతి రెడ్డి, కంకణాల కొమురయ్య, పాకాల కిషన్ రెడ్డి, బండారి అంగయ్య, బూర్ల సమ్మయ్య, ఉతికే ఓదేలు, బేతి కొమరారెడ్డి, శ్రీనివాస్, పాకాల లక్ష్మి, బూర్ల విజయ తదితరులు పాల్గొన్నారు. కాగా వృద్ధులకు, పిల్లలకు చేయూతను అందించినందుకు కౌన్సిలర్లు వారిని అభినందించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపి ణీని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం ఇంటింటికి వెళ్లి నేరుగా లబ్ధిదారులకు అందజేయ నున్నారు. హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలో చెక్కులు పంపిణీ ప్రారంభించి, తరువాత ఇందిరా నగర్ లబ్ధిదారులకు, రాజపల్లి గ్రామ లబ్ధిదారులకు, రంగాపూర్ గ్రామ లబ్ధిదా రులకు, పోతిరెడ్డిపేట గ్రామ లబ్ధిదారులకు అందజేసిన అనంతరం గ్రామంలో భోజన కార్యక్రమం అనంతరం వెంకట్రావ్ పల్లి గ్రామ లబ్ధిదా రులకు, సిర్సపల్లి, రాంపూర్ గ్రామాల లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి అందజే యనున్నారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ 16వ వార్డు రతాల పంపుకు చెందిన కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సదుల వినయ్ ఆత్మ హత్య చేసుకొని మరణించగా వినయ్ భౌతిక కాయానికి నివాళ్లు అర్పించి సోమ వారం వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలియ జేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం కోరుట్ల పట్టణ 30వ వార్డు బాలాజీ రోడ్డుకు చెందిన చిలుముల అరుణ ఇటీవల హైదరాబాద్ లో విద్యుత్ షాక్ తో మరణించగా భౌతిక కాయానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వీరి వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం,అన్వర్, గంధం గంగాధర్,కాంగ్రెస్ నాయకులు బలిజ రాజిరెడ్డి, దాసరి రాజశేఖర్,చిట్యాల లక్ష్మీనారాయణ, కడకుంట్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-1లో నేడు గ్రీవెన్స్ డే కార్యక్రమం

**సూర్య సెంటినరీ కాలనీ**



కార్మికుల సమస్యల పరిష్కారం కోసం డైరెక్టర్ (పా) ఎన్.వి.కే శ్రీనివాస్ సమక్షంలో తేదీ.13.08.2024 రోజున ఆర్జీ-1 ఏరియా జీఎం కార్యాలయంలో సాయం త్రం.4 గంటలకు " గ్రీవెన్స్ డే" కార్యక్రమం నిర్వహిం చటం జరుగుతుంది.అర్.జి.1 ఏరియా జీ.ఏం డి. లలిత్ కుమార్ నోడల్ అఫిసర్ గా వ్యవహరిస్తారు. కావునా ఆర్జీ-1,2,3,ఏపీఏ ఏరియాలలో పనిచేయు ఉద్యోగులు ఇట్టి "గ్రీవెన్స్ డే" లో పాల్గొని వారి వారి సమస్యలను డైరెక్టర్ (పా) దృష్టికి తీసుకెళ్లగలరని అధికారులు కోరుతున్నారు.

# డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోగలరు

## -మేనేజర్ ఎల్ గాంధీ నాయక్

**సూర్య సెంటినరీ కాలనీ**



ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి. లోడిపాజిట్ల పై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోగలరని సెంటినరీ కాలనీ(రత్నాపూర్) బ్యాంకు మేనేజర్ ఎల్ గాంధీ నాయక్ కోరారు. మేనేజర్ గాంధీ సోమవారం బ్యాంక్ నూతన వడ్డీ వివరాలను వెల్లడించారు.కెడిసిసి బ్యాంకు లో డిపాజిట్ చెయ్యండి...ఇతర బ్యాంకుల కంటే అత్యధికంగా వడ్డీ పొందండి అని ఆయన కోరారు. 7.82 శాతం డిపాజిట్లపై వడ్డీ చెల్లిస్తామని, సీనియర్ సిటిజన్లకు 8.35% వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. రూ. 5లక్షల డిపాజిట్ వరకు ఇన్సూరెన్స్ భద్రతా కలదని తెలిపారు. బంగారు ఆభరణంల హామీపై రుణములు ఇవ్వబడునని తెలిపారు. ప్రతి గ్రాముకు రూ. 4,900 ల చొప్పున గరిష్టంగా రూ. 20 లక్షల వరకు కేవలం 15 నిమిషాలలో ఒక్క సంవత్సరం కాలపరిమితి రుణము/ఓవర్ డ్రాఫ్ట్ మంజూరు చేయబ డునున్నారు. ఈ బ్యాంకులో సేవింగ్ ఖాతా, కరెంటు ఖాతా తెరిచి,పలు ప్రయోజనాలు పొందవచ్చునని అన్నారు. నగదు డిపాజిట్ లపై ఎలాంటి హ్యాండ్లింగ్ చార్జెస్ విధించబడవని, ఉచిత అకౌంట్ స్టేట్మెంట్ సదుపాయం కలదని తెలిపారు. ఈ బ్యాంకులో లాకర్ సౌకర్యము కలదని తెలిపారు. ఈ బ్యాంకు అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎన్. సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో బ్యాంకు పూర్తి సౌకర్యాలు అందించడంలో ముందుంది అన్నారు. వినియోగదారులు బ్యాంకు సమయంలో ఈ సెల్ నెంబర్: 9121014924 కు ఫోన్ చేస్తే మరిన్ని వివరాలు అందించబడతాయి అన్నారు.

## ముువ్వన్నెల జెండా సగర్వంగా ఎగిరేలా హర్ ఘర్ తిరంగా

**-తూతూమంత్రంగా కాంగ్రెస్ రైతు రుణమాఫి..**

**-బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సంతోష్..**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

దేశంలోని ప్రతీ భారతీయుడు సగర్వంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టాలని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా అభియానులో భాగంగా సోమవారం జిల్లా కార్యాలయంలో శక్తికేంద్ర ఇంచార్జీలతో సమావేశాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారివురు మాట్లాడుతూ, ఆగస్టు 11నుండి 15వరకు అన్ని గ్రామాల్లో ప్రతీ ఇంటిపై జాతీయజెండా ఎగురువేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ ఒక్క రైతుకు షరతులు లేకుండా రూ. 2లక్షల రూణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. తూతూమంత్రంగా రుణమాఫీ చేసి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు చంకలు గుద్దుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రుణమాఫీ కాని రైతుల పక్షానా ఉద్యమాలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వార్డుమెంబర్లు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీల గెలుపే ధ్యేయంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని సంతోష్, శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో మండల ఇంచార్జి ఒళ్లె తిరుపతి, నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్, శక్తికేంద్ర ఇన్చార్జిలు గాండ్ల రాజేశం, ఎళ్ళంకి పోశాలు, ఉపేందర్, సబ్బు మల్లయ్య, ఉమేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఇంజినీర్‌గా ఉదయ్ భాస్కర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఇంజనీర్(పీ.ఈ) గా ఉదయ్ భాస్కర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఫోర్ మేన్స్ బేస్ వర్కుషాప్ లో సన్మానించారు. ప్రాజెక్ట్ ఇంజనీర్ మాట్లాడుతూ ఫోర్ మేన్స్ అందరికి తగు సూచనలు చేసారు.. సేఫ్టీ తో కూడిన పనులు చేపించాలని, ఎప్పుడు తొందర పడకుండా జాగ్రత్తగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బేస్ వర్కుషాప్ హెచ్.ఓ.డీ జీ.వి. సత్యనారాయణ, రాజహరి,సమ్మయ్య, వెంకట్రాజం,శ్రీధర్, రాజేందర్, శ్రీనివాస్. మురళీధర్,జక్కుల.దామోదర్ రావు పాల్గొన్నారు.

## పర్సనల్ మేనేజర్ 'ముప్పిడి' కి ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1ప్రాజెక్టులో ఆర్జీ-3 నుండి ఆర్జీ-1 కు బదిలీపై వెళుతున్న పర్సనల్ మెనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి సోమవారం సన్మానం చేసారు. మేనేజర్ ఉదయ్ హరిజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి కేంద్ర కమిటీ నాయకులు గడ్డం తిరుపతి, పిట్ సెక్రటరీ వెంకటస్వామి, నాన్ ఆపరేషన్ పిట్ సెక్రటరీ ఎనగందుల సదానందం, జక్కుల దామోదర్ రావు కాంతాల కిషన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కొలిపాక సారయ్య, రవి,పిన్నింటి రాంరెడ్డి, గంధం శ్రీనివాస్, అధికారులు వడ్లకొండ. సునీల్ ప్రసాద్, కోటయ్య పాల్గొన్నారు. ఓసీపీ-1 సైట్ ఆఫీసులో బదిలీ పై ఆర్జీ-1కు వెళుతున్న పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేనేజర్ ఉదయ్ హరిజన్, అడిషనల్ మేనేజర్ కోటయ్య, ఏఐటీయుసీ ఫిట్ సెక్రెటరీ డీటీరావు, అసిస్టెంట్ సెక్రెటరీ మల్లేష్, పోంద్రు శ్రీనివాస్, నరేష్, కౌజు శ్రీనివాస్, సంజీవ్,ఓదెలు,పంజాల రవి, గోవర్ధన్, రజాక్, చోటేమియా,బంక శేఖర్, నాగమల్లు,బొట్ల రవి,నక్క రమేష్,పూర్ణచందర్, కమిటీ కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు.

## యువతను చిత్తు చేస్తున్న మత్తు పదార్థాలు

**సూర్య మంథని**



నేటి కాలంలో యువతను మత్తు అనే మహమ్మారి చిత్తు చేస్తుందని ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. సోమవారం మంథని బాలికల జూనియర్ కళాశాలలో నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అనే మత్తు పదార్థాల వినియోగం విద్యారి జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. ప్రతీ కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా మత్తు పదార్థాల వాడకం గురించి తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కొండమిది ఝాన్సీ,జగన్నాథుల తిరుపతి, రావుల తిరుమల్,ఎల్ ఆర్ కే రెడ్డి,హనుమండ్ల నగేష్, మ్యకల శ్రీదేవి,బొల్లవరం శ్రీధర్ రావు,కొమురయ్య,మానస, బోధనేతర సిబ్బంది రాజన్న, బియబానీ, అనసూర్య,, ప్రభాకర్లుపాల్గొన్నారు.

## జాతీయ అవార్డు అందుకున్న కావటి శ్రీశైలం

**సూర్య మంథని రూరల్**



ఢిల్లీలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పెద్దపెల్లి జిల్లా మంథని మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ కావేటి భూమయ్య కుమారుడు కావటి శ్రీశైలం యాదవ్ డిల్లీ లో గాయకుడు సామాజిక సేవకులుగా కలాకారునిగా గుర్తించి అవార్డు ప్రధానం చేశారు. భారతీయ విద్యాపీఠం ఆల్ ఇండియా యూత్ టీమ్ జీనిత్ ఇంటర్నేషనల్ సంస్థ చైర్మన్ మనీష్ గోవాయి కల్చరల్ మేనేజర్ మిథాలీ కాంబ్లీ చేతుల మీదుగా ఢిల్లీలో శ్రీశైలం యాదవ్ అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అవార్డును ప్రధానం చేశారు. శ్రీశైలం యాదవ్ అంతర్జాతీయ అవార్డు రావడం పట్ల నాగారం యాదవ సంఘం నాయకులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## హిందూ టెంపుల్ బెల్ సిస్టం బహుకరణ

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి హిందూ టెంపుల్ బెల్ సిస్టంను సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు మాజీ ఉప సర్పంచ్ కొప్పుల మహేష్ బహుకరించారు. కేవలం హిందూ ఆలయాల కోసం కర్నూలులో తయారుచేసిన ప్రత్యేక హిందూ టెంపుల్ బెల్ సిస్టం ఆలయ మైక్ సెట్ సిస్టానికి అమర్చితే ఆదివారం నుండి శనివారం వరకు ఆరోజు ఏ దేవునికి సంబంధించిన ప్రత్యేకమో ఆదేవుని యొక్క భక్తి గీతాలు ఉదయం,సాయంత్రం ఒక గంట పాటు వచ్చుకుంటూ ప్రతి గంటకోసారి సమయం సూచిస్తూ రెండు నిమిషాల పాటు ఒక భగవద్గీత శ్లోకం వస్తు ఉంటుంది. ?.8000 విలువగల పరికరాన్ని ఆలయానికి బహుకరించినందుకు ఆలయ కమిటీ, భక్తులు మహేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టాల మల్లేశం, కోశాధికారి బెజ్జంకి రమేష్,లెక్కల వజ్రారెడ్డి,గుడిపాటి సంతోష్ రెడ్డి, ఆలయ అర్చకులు ఉద్దండ రమేష్, వంగపల్లి వెంకటరమణ, దీకొండ వెంకటేశం, బండి స్వామి,కూసుకుంట్ల సతీష్ రెడ్డి, కోడూరి రాజేశ్వర్, ఆవుల ఐలయ్య,మెండె మల్లేశం, నాగుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పరిసరాలను పరిశుభ్రం చేయాలి

### రంగంపల్లిలోని బీసీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



గురుకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగంపల్లి లోని మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకులం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్ లో అందించే భోజనం నాణ్యత పెంచాలని , విద్యార్థులకు రుచికరంగా వంటలు చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వాన కాలం నేపథ్యంలో దోమల సమస్య రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, హాస్టల్ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా కన్వీనర్, గురుకుల ప్రిన్సిపాల్ మని దీప్తి , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే ను సద్వినియోగం చేసుకోండి

### -జీఎంలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) ఎన్.వి.కె.శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం-1,2,3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు,అధికారుల సమస్యల పరిష్కారం కొరకు రామగుండం-1 ఏరియాలో తేది 13-08-2024 (మంగళవారం) గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర.సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పనిచేస్తున్న ఉద్యోగులు మంగళవారం మధ్యాహ్నం 3:00 గంటలకు రామగుండం-1 ఏరియా జి.ఎం. కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డైరెక్టర్(పా) గారి చిరునామాతో వారి యొక్క గ్రీవెన్స్ పిటీషన్ ను అందజేయాలని. తద్వారా వారి దరఖాస్తును సంబంధిత విభాగం అధికారులకు పంపించి వారి సమస్యను వీలైనంత తొందరగా పరిష్కారం చేయడం జరుగుతుందని, కావున ఇట్టి అవకాశాన్ని ఉద్యోగులు,అధికారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ మహేంద్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ మహేంద్ర అని ఏఐటియుసి యూనియన్ నాయకులు అన్నారు. సెంటినరీ కాలనీలోని కేల్ మహేంద్ర భవన్ కార్యాలయం లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య మాజీ అధ్యక్షులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ అధ్యక్షులు, సింగరేణి కార్మికులకు సంస్థ లాభాల్లో వాటా పది శాతం సాధించిన మహానుభావుడు అమరజీవి కామ్రేడ్ మహేంద్ర 17వ వర్ధంతి ని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వర్ధంతి సభలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, సెంట్రల్ సెక్రెటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ డిటి రావు, ఓసిపి-2 ఫిట్ సెక్రెటరీ కె. వెంకటస్వామి, ఏఎల్పి అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ కుమార్, మైనింగ్ స్టాప్ డి.శ్రీనివాస్, బాధ పోశం, అనపర్తి రాజయ్య, వర్క్ షాప్ సెక్రెటరీ ఎన్.రమేష్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం

**.. జేఎన్టీయూ విద్యార్థుల ప్రతిజ్ఞ**

**సూర్య సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా డ్రగ్స్ రహితంగా మారుస్తామని సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సోమవారం ప్రతిజ్ఞ చేశారు. భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపుమేరకు ఈ కళాశాలలో నక్ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరుకు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వికాసిత్ భారత్ కా మంత్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఈ కట్టుబాటుకు ముందుండాలని ప్రిన్సిపాల్ కోరడం జరిగింది. మా నుంచి మార్పును ప్రారంభిస్తామని విద్యార్థులందరూ ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి, సునీల్, కన్నూర్ ఓదెలు విద్యార్థులు పాల్గొన్నారు.

# నగదు పంపిణీతో మాత్రమే మత్స్యకారుల బతుకులు మారుతాయి

## - మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి

**సూర్య మంథని**

మత్స్యకారులకు చేప పిల్లలు ఇవ్వడానికి బదులుగా నగదు పంపిణీ చేస్తేనే మత్స్యకారుల బతుకులు మారుతాయని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్,మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పోతరవేని క్రాంతి అన్నారు. మత్స్యకారులకు ప్రతి సంవత్సరం జూన్ నెలలో అందించవలసిన ఉచిత చేప పిల్లలు ఆగస్టు రెండో వారం వచ్చినప్పటికీ ఇంకా అందుబాటులోకి రాలేదన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు చేపపిల్లలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిదన్నారు.టెండర్ ప్రక్రియ ద్వారా అందించే క్రమంలో నాసిరకం చేప పిల్లలను అందించడం, కాంట్రాక్టర్లకు సరైన సమయంలో డబ్బులు చెల్లించకపోవడం మూలంగా ఈసంవత్సరం టెండర్ నోటిఫికేషన్ వచ్చినప్పటికీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్య



కారులకు చేప పిల్లలు ఇవ్వడానికి బదులుగా నగదు పంపిణీ కార్యక్రమం చేపడతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు, ఇదే విషయాన్ని కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మత్స్యకారులకు నగదు సహకారం చేయాలనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయం గురించి పునరాలోచన చేసి త్వరితగతిన మత్స్యకారుల గురించి సరైన నిర్ణయం తీసుకొని స్పందిస్తుందని కోరుకుంటున్నామన్నారు. లేనియెడల సమస్య తీవ్ర రూపం దాలిస్తే ఎటువంటి పోరాటానికైనా మత్స్యకారులు వెనుకాడేది లేదన్నారు. వీరు నగదు పంపిణీ ద్వారా నాణ్యమైన చేప పిల్లలను సరైన సమయంలో కొనుగోలు చేసుకొన మత్స్య కారుల జీవితాలు బాగుపడుతాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో పూర్తిగా విఫలం చెందినందున మత్స్యకారులు చాలా ఇబ్బందులకు గురైనందున కనీసం ఈసారైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకొని మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రత్యేక చొరవ తీసుకొని ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని క్రాంతి కోరారు.

### శ్రీ చైతన్య లో ఘనంగా అబాకస్ దినోత్సవ వేడుకలు

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రపంచ అబాకస్ దినోత్సవాన్ని వైస్ ప్రిన్సిపాల్ ఏ.జ్యోతి ఆధ్వర్యంలో ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. శహిదొద్దిన్ మాట్లాడుతూ విద్యార్థులలో ఏకాగ్రత, ఆలోచన పరిధి పెరగడానికి అబాకస్ దోహదపడుతుందని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ అబాకస్ విద్యార్థులు నేర్చుకోవడం ద్వారా గణిత శాస్త్రంలో గణితాన్ని సులభంగా నేర్చుకొని ఒకటో తరగతి రెండవ తరగతి చదువుతున్న పిల్లలు ఐదో తరగతి పిల్లల గణితాన్ని కూడా చాలా సులభంగా గణితంలో చాలా సులభంగా లెక్కలు చేస్తారు.ముందు చూపుగా మా పాఠశాలలో ఈ సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్, రాజేష్, అంజలి,కార్తీక, సమత, లావణ్య, నవ్య, శిరీష, మంజు భార్గవి, శ్రీలేఖ, మల్లీశ్వరి, సాహితి, మమత, అనుష,స్వప్న, సువర్ణ, వనజ, రజిత విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీఎంకు వార్డు కౌన్సిలర్ లేఖ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని జగిత్యాల 35 వ వార్డు కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ సోమవారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. జగిత్యాల జర్నలిస్టులు గత పది రోజుల నుండి నిరసన దీక్ష చేయడం జరుగుతుందని, గత 30 సం,, ల నుండి ఇంటి స్థలాల కొరకు ప్రతి ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇస్తూ పోరాటం చేస్తూ వస్తున్నారని లేఖలో తెలిపారు. కాని, ఏ ప్రభుత్వం వీరికి ఇంటి స్థలాలు మంజూరి చేయడం లేదు. ప్రభుత్వంకు, ప్రజలకు మధ్య ఒక వారధి గా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడంలో పాత్రికేయులే ప్రముఖ పాత్ర పోషిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధన లో వీరి పాత్ర చాలా కీలకమైనది రాజ్యాంగంలో ఫోర్త్ ఫిల్లర్ గా మీడియా ఉంది. రాజ్యాంగానికి ఫోర్ పిల్లర్స్ కూడా ముఖ్యమైనవే. ఇందులో ఒక్కటి పనిచేయక పోయినా రాజ్యాంగం నిలబడలేదు కావున వీళ్ళ ప్రాధాన్యతను గుర్తించి ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేయాలని మనవి చేశారు.



### పెండింగ్ స్కాలర్షిప్ విడుదల కై విద్యార్థుల ర్యాలీ

**సూర్య జగిత్యాల**

గత మూడు సంవత్సరాలుగా నిలిచి పోయిన స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తమ చదువుకు ఆటంకం కల్పించవద్దని కోరుతూ జగిత్యాల లోని పలు డిగ్రీ కళాశాలల విద్యా ర్థులు సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ చౌరస్తా నుండి తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి తమ ఆవేదన వెలుబుచ్చారు. సీఎం వెంటనే తమ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి తమ ఉన్నత విద్యకు ఎలాంటి ఆటంకం లేకుండా దోహదపడాలని కోరారు.

### కొత్త రెవెన్యూ చట్టంతో సమస్యలు పరిష్కారం

**సూర్య జగిత్యాల**



నూతన ఆర్వోఆర్ చట్టంతో సమస్య లన్నింటికి పరిష్కారం దొరుకు తుందని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన జగిత్యాల జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లా డారు.ధరణి పోర్టల్, ఆర్వోఆర్-2020 నిబంధనల చట్టం సృష్టించిన సమ స్యలతో రైతులు,ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఆదివా రం కరీంనగర్ లో నూతన రెవెన్యూ చట్టంపై జరిగిన రాష్ట్ర స్తాయి సద స్సులో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,రెవెన్యూ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీం దర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్ తదితర రెవెన్యూ నేతల సూచనలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు.ప్రభుత్వం కొత్త చట్టం చేసే ముందు వివిధ వర్గాల నుంచి సూచనలను తీసుకోవడం శుభపరిణామమన్నారు.రెవెన్యూ వ్యవస్థ బలంగా ఉంటేనే అది అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనంగా ఉంటుందన్నారు.రెవెన్యూ ఉద్యోగులు ప్రభుత్వంకు కళ్ళు, చెవుల్లాంటి వారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొనడం ను స్వాగతిస్తున్నట్లు చెప్పారు.కొత్త చట్టం లో అనేక రకాల సమస్యలు తహశీల్దార్,ఆర్డీవో స్తాయిల్లోనే పరిష్కారం చేసేందుకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తుండడం తో ప్రజలకు మేలైన రెవెన్యూ సర్వీసులు అందుతాయని తెలిపారు.

### గ్రీవెన్స్ డే ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**–బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11మంది అర్జీదారులతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

### గిరిబాబు కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని అప్పారావు పేట గ్రామం లో సోమవారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎబి విపి ప్రముఖ్ రాచకొండ గిరిబాబు కుటుంబాన్ని పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం గిరిబాబు తండ్రి అనారోగ్యం తొ మరణించారు. ఈ సందర్భంగ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లా డుతూ కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, బండ లింగా రెడ్డి, గౌతమ్ రెడ్డి, ఏలేటి నరసింహా రెడ్డి, బుచ్చురాములు, నాంపల్లి రాజేశం, బండ నరసింహ రెడ్డి, గుంటుక అంజి, అరుణ్ కుమార్, సాయిబాబా,రాహుల్,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపిడివో కార్యాలనికి గోడ గడియారం అందించిన మాజీ కో అప్సన్ చాంద్ పాషా

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి మాజీ కో అప్సన్ సభ్యులు చాంద్ పాషా సోమవారం గోడ గడియారం అందించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయా సిబ్బంది మాజీ కో అప్సన్ సభ్యులు చాంద్ పాషాను అభినందించారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

బాలుర వసతి గృహం ఆవరణలో ఏర్పా టుచేసిన ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండాను రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వసంత్రం లక్ష్యంగా విద్యా ర్థులను చైతన్యం చేసిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ స్వతంత్ర ఉద్యమ సమ యంలో అక్కడక్కడ ఎవరికి వారుగా పోరాడుతున్న విద్యార్థులను ఏకం చేసి జాతీయస్థాయిలో ఏర్పడిన తొలి విద్యార్థి సంఘముగా ఏఐఎస్ఎఫ్ నిలి చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీకాంత్ స్టాలిన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయిరామ్, అజాద్ జిల్లా సహాయ కార్యదర్శి కనుకుంట్ల సుమన్, బొబ్బిలి రాకేష్లు పాల్గొన్నారు.

### డ్రగ్స్ ,ఇవీటిజింగ్ పై గాయత్రి కళాశాలలో అవగాహన సదస్సు

**సూర్య- పెద్దపల్లి టౌన్**



జిల్లాలోని గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాలలో డ్రగ్స్ & ర్యాగింగ్, సైబర్ క్రైమ్ పై పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు, ఏఎస్ఐ రామస్వామి అవగాహన కల్పించారు. ఏ దేశానికైనా యువతే శక్తి, సమాజం దేశం అభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, కాబట్టి డ్రగ్స్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్ లో గరిష్ట సంఖ్యలో యువత చేరడం చాలా ముఖ్యమని అన్నారు. దేశం యొక్క సవాలును స్వీకరిస్తూ మనం నషాముక్త్ భారత్ అభియాన్ క్రింద ఐక్యతగా ఉండి సమాజం, కుటుంబం,స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా డ్రగ్స్ రహితంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా కంప్లైంట్ బాక్స్ ను ఏర్పాటు చేశారు, ఎవరైనా డ్రగ్స్, ర్యాంగింగ్, ఎవిటిజింగ్ కి పాల్పడినట్లయితే వారి పేరు అడ్రస్ తో పాటు కంప్లైంట్ బాక్స్ లో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ జే.రవీందర్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

### ఎల్లబోతరంలో ఆయుష్ ఆయుర్వేదిక్ వృద్ధాప్య వైద్య శిబిరం కార్యక్రమం

**సూర్య సైదపూర్**

ఎల్లబోతారం గ్రామం లో సోమవారం ప్రభుత్వఆయుర్వేద వైద్యశాల ఆధ్వ ర్యంలో డిపార్మెంట్ ఆఫ్ ఆయుష్ తెలం గాణ ప్రభుత్వం 50 వయసు పై బడి న వృద్దులకు వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వ హించారు.ఈ క్యాంప్ నందు రక్త పోటు మధుమేహం షుగర్ కీళ్ల నొప్పులు నడు మునొప్పి అర్శ మొలలు ఉచి తంగా మందులు పంపిణి చేశారు ఈ కార్య క్రమంలో జిల్లా ప్రోగ్రాం అది. కారి జి.ప్రవీణ్ కుమార్ డాక్టర్ కవిత గొర్రె, ఫార్మాసిస్ట్ రాజమణి ధాయ రీటా (S.N.O) స్వామి ఆశ వర్కర్ అంజలి, గ్రామ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# అటవీ భూముల్లో అక్రమార్కుల పాగా

## -ప్లాంటేషన్ ధ్వంసం చేసి అటవీభూమి చదును - 11వేల మొక్కలు మాయం

## - శివంగాలపల్లి- కోనరావుపేట అటవీ భూముల్లో అక్రమంగా భూమి సాగు

## - చోద్యం చూస్తున్న అటవీ అధికారులు

**సూర్య కోనరావుపేట**

అటవీ భూమి కనిపిస్తే చాలు,అందులో పాగా వేస్తున్న అక్రమార్కులు. అధికారుల నిర్లక్ష్యం తో విలువైన అటవీ ప్రాంతం మాయమైపోతున్నది. కనుమరుగుతున్న అడవుల్లో తిరిగి చెట్లను పెంచడం కోసం గత ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు హరితహారం లో చెట్లను నాటించినప్పటికి యధేచ్ఛగా పంటను సాగు చేస్తున్నారు.వృక్షాలు, చెట్లు నరికివేతకు గురై విలువైనా అడవులు అంతరించిపోతున్న అటవీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిసున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గిరిజనేతరులు అటవీ భూములను సాగు యోగ్యంగా మార్చుకునేందుకు ప్లాంటేషన్ చేసిన ప్రాంతాలను లక్ష్యంగా పెట్టుకోని, వాటిని ధ్వంసంకు పాల్పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, అక్రమార్కులకు వరంగా మారి అటవీ భూములు అన్యాక్రాంత మవుతున్నాయి. ఏకంగా కొందరైతే ఆటవీ భూముల్లో గుడిసెలు వేసి, కబ్జా చేసిన భూమిని కాపాడుకునేందుకు నిత్యం అందులో ఉంటూ పర్యవేక్షిస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. వందల ఎకరాల్లో అటవీ భూములు కబ్జా కోరల్లో చిక్కుకుంటున్న పట్టించుకునే వారే కరువయ్యారు. కోనరావుపేటతో పాటు శివంగాలపల్లి గ్రామాల్లో అటవీ భూములల్లో ఉన్న చెట్లను నరికివేసి, రాత్రి పూట ట్రాక్టర్లతో చదును చేస్తున్నారు. వెంకటాపూర్ సెక్షన్ పరిధిలో ఉన్న శివంగాలపల్లి గ్రామ శివారులోని కంపార్టు నెంబర్ 176-3 బ్లాక్ లో 2022-23లో 11,110 వేల మొక్కలను నాటారు. ఈ ప్రాంతంలో వేప, రావి, మర్రి, మేడి, అల్లనేరేడు, చింత, నమిలినార, కానుగా, తాని, జీత్రేగి, పనస మొక్కలను నాటారు. అయితే విలువైనా భూమి కావడంతో కొందరు. వ్యక్తులు ట్రాక్టర్ల సహాయంతో ఆరు నెలల క్రితం నాటిన మొక్కలను ధ్వంసం చేశారు. దీంతో విషయం తెలుసుకున్న అటవీ అధికారులు ద్వంసం చేసిన పది మంది వ్యక్తుల పై కేసులు నమోదు కూడా చేశారు. మొక్కలు పోయినప్పటికి ఇప్పటి వరకు అటవీ భూమిని కాపాడారు. కానీ ఇటీవల జరిగిన బదిలీల్లో కొత్తగా అటవీ అధికారులు రావడంతో ఇదే అదునుగా భావించి, ఈ ప్రాంతంలో 50ఎకరాల్లో భూమిని చదును చేశారు. అటవీ అధికారులు ఏర్పాటు చేసిన పనులు వివరాలు తెలిపే గద్దెను సైతం కూల్చివేశారు. అదేవిధంగా వ్యక్తులు ట్రాక్టర్ల సహాయంతో ఆరు నెలల క్రితం నాటిన మొక్కలను ధ్వంసం చేశారు. దీంతో విషయం తెలుసుకున్న అటవీ అధికారులు ద్వంసం చేసిన పది మంది వ్యక్తుల పై కేసులు నమోదు కూడా చేశారు. మొక్కలు పోయినప్పటికి ఇప్పటి వరకు అటవీ భూమిని కాపాడారు. కానీ ఇటీవల జరిగిన బదిలీల్లో కొత్తగా అటవీ అధికారులు రావడంతో ఇదే అదునుగా భావించి, ఈ ప్రాంతంలో 50ఎకరాల్లో భూమిని చదును చేశారు. అటవీ అధికారులు ఏర్పాటు చేసిన పనులు వివరాలు తెలిపే గద్దెను సైతం కూల్చి వేశారు. అదేవిధంగా కోనరావుపేట మండల కేంద్రా నికి కూతవేటు దూరంలో ఉన్న అటవీ భూమిని అక్రమించుకోవడంతో పాటు అందులోనే గుడిసే వేసుకోని, కబ్జా చేసిన భూమికి కాపాలా దారు ఉన్నప్పటికి,అధికారులు పట్టించు కోవడం పై పలు విమర్శలు వెల్లువెత్తున్నాయి. కోనరావుపేట విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నుంచి మల్కాపేట రిజర్వాయర్ బండ్-1 వరకు అటవీ భూమిలోచెట్లను నరికివేశారు. ఇదంతా కళ్లముందే కనిపిస్తున్న అధికారులు చర్యలు



తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. మరో పక్కా ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్చదనం పేరిటరూ. కోట్లు వెచ్చించి, మొక్కలను నాటుతుంటే, మరొపక్కా అటవీ గ్రామాల్లో చెట్లను నరికవేసి, భూములను చదును చేసి, పర్యావరణానికి ముప్పు తీసుకవస్తున్నారు. ఒకప్పుడు దట్టమైనా అటవీప్రాంతంగా ఉండే పచ్చని ప్రాంతం నేడు మైదానాన్ని తలపిస్తోంది. అటవీ అధికారులు స్థానికంగా ఉండకుండా కరీంనగర్ తో పాటు ఇతర ప్రాంతాలు రాకపోకలు సాగించడంతో రాత్రి పూట అక్రమార్కులు అక్రమణకు పాల్పడుతున్నారు. అదేవిధంగా ఇప్పటికైనా అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా అటవీ ఉన్నతాధికారులు కట్టుదిట్ట మైనచర్యలు తీసుకోవడంతో పాటు అధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండేలా ఆదేశాలు జారీచేస్తేనే భవిష్యత్తు తరాలకు అటవీ సంపదను అందించగలం.

### అటవీ భూముల్లో సాగు చేస్తే కేసులు నమోదు

**- మోహన్ లాల్, వెంకటాపూర్ సెక్షన్ అటవీ అధికారి**

శివంగలపల్లిలో ప్లాంటేషన్ చేసిన ప్రాంతంలో ధ్వంసం చేసిన వ్యక్తుల పై గతంలోనే కేసులు నమోదు అయ్యాయి. తిరిగి భూమిని సాగు చేస్తే చర్యలు తీసుకుంటాం. కోనరావుపేటలో అటవీ భూమిలో వేసిన గుడిసేను తొలగించడంతో పాటు భూమిని స్వాధీనం చేసుకుంటాం. బండ్-1 ప్రాంతంలో చెట్ల నరికివేత పై విచారణ చేపట్టి, చర్యలు తీసుకుంటాం. అటవీ భూముల్లో అక్రమిస్తే కేసులు నమోదుకు వెనుకాడం.








# ప్రభుత్వాలు మారిన మాబ్రతుకులు మారట్లేదు

## - ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తమ వాటాను కేటాయించాలి - జమియతుల్ ఖురేషి తెలంగాణ అధ్యక్షుడు మొయిజ్ బాబు చౌదరీ

**సూర్య కరీంనగర్ టౌన్**

ప్రభుత్వాలు మారినప్పటికీ తమ కులం బ్రతుకులు మారట్లేదని ప్రభుత్వం తమను అట్టడుగు వర్గాల కేటగిరిలో చేర్చి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తమకు కూడా కేటాయించాలని జమియతుల్ ఖురేష్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ మొయిజ్ బాబు చౌదరి డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుసలాంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను జమియతుల్ ఖురేష్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొయిజ్ బాబు చౌదరి మాట్లాడుతూ గడచిన 80 సంవత్సరాలుగా కరీంనగర్ నగరంలో పురాతన పశువదశాల నే




గత్యంతరంగా మారిందని కరీంనగర్ స్మార్ట్ సిటీగా రూపాంతరం చెందినప్పటికీ హైదరాబాద్ సిద్దిపేట నిజామాబాద్ తరాలు ఆధునిక పశు వదశాల నిర్మాణం చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తోందని విమర్శించారు. ప్రతి జిల్లాలో మోడల్ పశు వదశాలను నిర్మించాలని తమ కటికే కులానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రత్యేక కోటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. త్వరలో కరీంనగర్ నగరంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ముస్లిం కటిక కుల బాంధవులను సేకరించి వేలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ముందుగా స్లాటర్ హౌస్ తదితరుల ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం స్థానికులతో వారి సమస్యల పట్ల రాష్ట్ర కమిటీ ఆరా తీసి నోట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు జిహెచ్ఎంసి కోఆప్షన్ సభ్యుడు జానీ భాయ్, ప్రధాన కార్యదర్శి ఫరీదోద్దీన్ ఖురేషి, మన్సూర్ చౌదరి, బాబుభాయి, షాబుద్దీన్ ఖురేషి, మసూద్ ఖురేషి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఖురేషి, అక్బర్ ఖురేషి, ఆమెర్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన దామేర సత్యం

## - పార్టీ బలోపేతం పై దృష్టిపెట్టాలని నేతలకు చంద్రబాబు సూచన

**సూర్య. ఇల్లంతకుంట**

ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో సోమవారం టి.టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం మర్యాద పూర్వకంగా సోమవారం కలిశారు..ఈ సందర్బంగా పుష్పగుచం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ లో తెలుగుదేశం పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని,సభ్యత్వ నమోదు పై దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ లో పార్టీ బలోపేతం పై నాయకులనుండి సూచనలు, అభిప్రాయాలు తీసుకున్నట్లు దామెర తెలిపారు. నేతలంతా ఎన్టీఆర్ భవన్ కు పరిమితం కాకుండా ప్రజాక్షేత్రం లోకి వెళ్లి పార్టీ బలోపేతం చేయాలనీ అన్నారని, త్వరలో ఆన్ లైన్ సభ్యత్వ నమోదును త్వరలో ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.నాయకుల పని తీరును బట్టి ప్రజాభిప్రాయం మేరకే పదవులు వస్తాయన్నారు. ప్రతి నిత్యం నాయకులు పని తీరును పార్టీ గమనిస్తుందని,స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటలని చంద్రబాబు సూచించిన్నట్లు దామెర సత్యం తెలిపారు.

# హిందువుల పై దాడిని నిరసిస్తూ భారీ ర్యాలీ.

**సూర్య,రాయికల్**



బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా రాయికల్ పట్టణంలో పార్టీలకతీతంగా అన్ని వర్గాల నాయకులు, యువకులు సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక అంగడి బజార్ లో ప్రజా ప్రతినిధులు, నాయకులు,యువకులు,మౌనం పాటించి క్రోవత్తులతో నివాళులు అర్పించారు. హిందువులపై దాడులను అరికట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

# విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని విద్యను బోధించాలి

## -జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావులి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా జిల్లా విద్య అధికారి జనార్ధన్ రావు సందర్శించారు. పాఠశాల యొక్క రిజిస్టర్లను రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు భాషలో పట్టు లేనిచో మిగతా సబ్జెక్టులు ఏవి అర్థం కావని తెలిపారు. కాబట్టి పాఠశాలలో ఉన్న విద్యార్థులు అందరిని సిబ్బంది దత్తత తీసుకొని వారు భాషలో పట్టు సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. అందుకు 30 రోజుల ప్రణాళికను సిద్ధం చేసుకోమని చేసుకోండని సూచించారు. CRPలు ప్రతిరోజు ఒక పాఠశాలను ఉదయం 8 గంటల 55 నిమిషంలలోపు చేరుకొని ఉపాధ్యాయుల హాజరును 9 గంటల రకు మండల విద్యాధికారి కి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు తెలుపుతూ వారి ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి కి చేరాలని తెలిపారు.

# సింగరేణి ఫారెస్ట్ అధికారుల బదిలీలు

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఫారెస్ట్ అధికారులను సోమవారం రాత్రి బదిలీ చేస్తూ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్జీ-3 ఫారెస్ట్ డీజీఎం బానోత్ కర్ణ నాయక్ ను మొదట మందమర్రి డివిజన్ కు బదిలీ చేయగా, ఇప్పుడు బదిలీ రద్దు చేశారు. ఈయనను ఆర్జీ-1 డివిజన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వేలబడ్డాయి. ఆర్.వి రమణారెడ్డి ని మంద మర్రి, బెల్లంపల్లి డివిజన్ కు,బొడం పూడి కళ్యాణ్ ను ఆర్జీ-3, భూపాలపల్లి డివిజన్ కు బదిలీ చేశారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి వైద్యుల నిరసన

**సూర్య-గోదావరిఖని**



పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ మీద అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ ఇక్కడి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో మహిళా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి, హత్య చేయడం పట్ల స్థానిక వైద్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి కేసు దర్యాప్తును సిబీఐకి అప్పగించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి వైద్య సేవలు అందించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్, ప్రొఫెసర్ డాక్టర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ భారతీయుడి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

## -అంబేద్కరును రెండుసార్లు ఓడించిన కాంగ్రెస్ -బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో రెండు సార్లు అంబేద్కరును కాంగ్రెస్ పార్టీ ఓడించిందని, అలాంటి పార్టీ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో తిరంగా యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సునీ ల్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది మహ నీయులు వారి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి, భరతమాత ఒడిలో సేదదీరుతున్నారని కొనియాడారు. అలాంటి దేశభక్తుల స్మరించుకోవడం భారతీయులుగా అందరి బాధ్యత అని గుర్తు చేశారు. దీనిలో భాగంగానే ప్రతీ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసే కార్యక్రమానికి స్వీకారం చుట్టినట్లు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75యేళ్ళు పూర్తి కావస్తున్న సంద ర్భంగా దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాలు ఎగురవేసే కార్యక్రమాలు చేప డుతున్నట్లు వివరించారు. బస్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ కమాన్ మీదుగా జెండా చౌరస్తా, అమరునగర్ వరకు కొనసాగింది. ఈ కార్య క్రమంలో నాయకులు తంగేడు రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, ఒల్లెపు తిరుపతి, పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, కారంగుల శ్రీనివాస్, రాజన్న పటేల్, కౌన్సిలర్ రాజం మహం తాకృష్ణ, పెంజర్ల రాకేష్, బిజెవై ఎం పట్టణ అధ్యక్షుడు కుక్క వంశీకృష్ణ, పాల్గొన్నారు.




# బెంగాల్ లో డాక్టర్ హత్యను నిరసిస్తూ టీటీడీజీఏ కొవ్వొత్తుల ర్యాలీ

## - దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

## - వైద్యులు, సిబ్బందికి రక్షణ కల్పించాలని వినతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పశ్చిమ బెంగాల్ లోని ఆర్.జి.మెడికల్ కాలేజీలోని పల్మనరీ విభాగంలో రాత్రి విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ను సెమినార్ రూంలోనే రేప్ చేసి హత్య చేయడాన్ని తెలంగాణ టీచింగ్ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ (టీటీడీజీఏ) తీవ్రంగా ఖండించింది. టీటీడీజీఏ అసోసియేషన్ కరీంనగర్ శాఖ అధ్యక్షులు డాక్టర్ హరి క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో ఐఎంఏ అసోసియేషన్ నాయకులు, ప్రతిమ, చల్మెడ మెడికల్ కాలేజీలతోపాటు కరీంనగర్ కు చెందిన డాక్టర్లు ఈరోజు సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా నుండి కోర్టు చౌరస్తా వరకు నిర్వహించిన ఈ కొవ్వొత్తుల ర్యాలీలో దోషులను కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న డాక్టర్లకు రక్షణ లేకుండా పోయిందని ఈ సందర్భంగా డాక్టర్ హరిక్రిష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం కాపాడుతు డాక్టర్లకు రక్షణ కల్పించాలంటూ నినాదాలు చేశారు. తెలంగాణ, పశ్చిమబెంగాల్ సహా దేశవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్లకు, నర్సులకు, ఇతర మెడికల్ సిబ్బందికి హాస్పిటల్స్ లో తగిన పోలీస్ సెక్యూరిటీ కల్పించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

# మోడల్ స్కూల్లో నిషా ముక్త్ భారత్ కార్యక్రమం

**సూర్య ఓదెల**

మండలంలోని స్థానిక మోడల్ స్కూల్లో ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో నిషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమైందని యువత చెడు అలవాట్లతో తమ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్, మద్యానికి బానిసగా మారి తమ కుటుంబాలను, సమాజంలో గౌరవాన్ని కోల్పోతున్నారని అన్నారు. స్కూల్లో పిల్లలతో చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని మాదక ద్రవ్యాలు రహితంగా మార్చడానికి శక్తి మేరకు నేను కృషి చేస్తానని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో విద్యార్థులు హెచ్ఎం జావిద్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దమ్మయ్యపేట గ్రామానికి సెల్ సిగ్నల్స్ వచ్చేటట్టు చెయ్యండి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని మారుమూల గ్రామం అయిన దమ్మయ్యపేట కు సెల్ సిగ్నల్స్ రావట్లేదు అని కొడిమ్యాల మండల బిజెపి అధ్యక్షులు రేకులపెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యం లో గ్రామ నాయకులు సాయిబాబా గ్రామస్థులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామం లో ఎలాంటి సెల్ టవర్లు లేవని ఏ ఒక్క కంపని సెల్ సిగ్నల్స్ రావట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.ధీ%శీ%తో గ్రామం అభివృద్ధి కి దూరం అవుతుంది అని ఎలాంటి సమాచారం అందట్లేదు అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారుల తో మాట్లాడి వెంటనే దమ్మయ్యపేట గ్రామానికి సెల్ సిగ్నల్స్ వచ్చేటట్టు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, సాయిబాబా, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారున్ని పరామర్శించిన తెలంగాణ ఆహార భద్రత కమిషన్ సభ్యులు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మామిడి మొగిలి కూతురు అకాల మరణం చెందగా సోమవారం వారి కుటుంబాన్ని తెలంగాణ ఆహార భద్రత కమిషన్ సభ్యులు ,తెలంగాణ ఉద్యమకారులు ఒరుగంటి ఆనంద్ పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుడు ఎద్ల జోగి రెడ్డి, కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కనక కుమారస్వామి, పోరండ్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, సంజీవ్, నామాల శ్రీనివాస్, శ్రీధర్, సాగర్, కూనమల మల్లేశం, తాటిపల్లి శంకర్ ,రాజయ్య చొప్పరి సుధాకర్ ,తదితరులు పాల్గొనడం జరిగింది .

# డ్రగ్స్ ,ఈవిటీజింగ్ పై గాయత్రి కళాశాలలో అవగాహన సదస్సు

**సూర్య- పెద్దపల్లి టౌన్**

జిల్లాలోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో డ్రగ్స్ ర్యాగింగ్, సైబర్ క్రైమ్ పై పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు ఏఎస్ఐ రామస్వామి అవగాహన కల్పించారు. ఏ దేశానికైనా యువతే శక్తి, సమాజం దేశం అభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, కాబట్టి డ్రగ్స్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్ లో గరిష్ట సంఖ్యలో యువత చేరడం చాలా ముఖ్యమని అన్నారు. దేశం యొక్క సవాలును స్వీకరిస్తూ మనం నషాముక్త్ భారత్ అభియాన్ క్రింద ఐక్యతగా ఉండి సమాజం, కుటుంబం,స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా డ్రగ్స్ రహితంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా కంప్లైంట్ బాక్స్ ను ఏర్పాటు చేశారు,ఎవరైనా డ్రగ్స్, ర్యాగింగ్, ఎవిటీజింగ్ కి పాల్పడినట్లయితే వారి పేరు అడ్రస్ తో పాటు కంప్లైంట్ బాక్స్ లో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ జె .రవీందర్ లెక్చరర్స్ పాల్గొన్నారు.




# విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికతో చదివితే లక్ష్యాన్ని సాధిస్తారు

## -ప్రిన్సిపల్ ఎల్ స్వాతి

**సూర్య,చొప్పదండి**

విద్యార్థులకు ఏకాగ్రత ఉంటేనే విద్యారంగంలో రాణించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలను తీసుకువస్తారని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ స్వాతి అన్నారు. గురుకుల కళాశాలలో నిర్వహించిన స్వాగతోత్సవ వేడుకలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళిక రూపొందించుకొని ఏకాగ్రతతో విద్యను అభ్యసిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అన్నారు. ప్రతి విద్యార్థి నేటి నవీన నాగరికతకు సాంకేతిక పరిజ్ఞానానికి అనుకూలంగా తమ పరిజ్ఞానాన్ని పెంపు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇతర విద్యార్థులతో స్నేహంగా ఉంటే ఇతర అంశాలపై సముచిత ఆలోచనలు కలుగుతాయని అన్నారు. 10,ఇంటర్మీడియట్ విద్యార్థులు ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా చదవాలని సూచించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గురుకుల వైస్ ప్రిన్సిపల్ అలివేలు,దీప్తి, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో ఘనంగా అబాకస్ దినోత్సవ వేడుకలు

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రపంచ అబాకస్ దినోత్సవాన్ని వైస్ ప్రిన్సిపాల్ ఏ .జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. శహాబొద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులలో ఏకాగ్రత, ఆలోచన పరిధి పెరగడానికి అబాకస్ దోహదపడుతుందని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ అబాకస్ విద్యార్థులు నేర్చుకోవడం ద్వారా గణిత శాస్త్రంలో గణితాన్ని సులభంగా నేర్చుకొని ఒకటో తరగతి రెండవ తరగతి చదువుతున్న పిల్లలు ఐదో తరగతి పిల్లల గణితాన్ని కూడా చాలా సులభంగా గణితంలో చాలా సులభంగా లెక్కలు చేస్తారు.ముందు చూపుగా మా పాఠశాలలో ఈ సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్, రాజేష్, అంజలి,కార్తీక, సమత, లావణ్య, నవ్య, శిరీష, మంజు భార్గవి, శ్రీలేఖ, మల్లీశ్వరి, సాహితి, మమత, అనుష,స్వప్న, సువర్ణ, వనజ, రజిత విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

బాలుర వసతి గృహం ఆవరణలో ఏర్పాటుచేసిన ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండాను రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం లక్ష్యంగా విద్యార్థులను చైతన్యం చేసిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ స్వతంత్ర ఉద్యమ సమయంలో అక్కడక్కడ ఎవరికి వారుగా పోరాడుతున్న విద్యార్థులను ఏకం చేసి జాతీయస్థాయిలో ఏర్పడిన తొలి విద్యార్థి సంఘముగా ఏఐఎస్ఎఫ్ నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీకాంత్ స్టాలిన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయిరామ్, అజాద్ జిల్లా సహాయ కార్యదర్శి కనుకుంట్ల సుమన్, బొబ్బిలి రాకేష్ లు పాల్గొన్నారు.

# ఎల్లబోతారంలో ఆయుష్ ఆయుర్వేదిక్ వృద్ధాప్య వైద్య శిబిరం కార్యక్రమం

**సూర్య సైదాపూర్**

ఎల్లబోతారం గ్రామం లో సోమవారం ప్రభుత్వఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణ ప్రభుత్వం 50 వయసు పై బడిన వృద్ధులకు వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు.ఈ క్యాంప్ నందు రక్తపోటు మధుమేహం షుగర్ కీళ్ల నొప్పులు నడుమునొప్పి అర్శ మొలలు ఉచితంగా మందులు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి జి.ప్రవీణ్ కుమార్ డాక్టర్ కవిత గౌరె, ఫార్మాసిస్ట్ రాజమణి ధాయ రీటా (S.N.O)స్వామి ఆశ వర్కర్ అంజలి, గ్రామ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.